నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం 15 ఏప్రిల్ 2023





మార్మోగిన జైభీమ్ నినాదం

- సీఐటీయూ ఆధ్వర్యంలో సహపంక్తి భోజనాలు
- రక్తదాన శిబిరాలు, ర్యాలీలు చేసిన కేవీపీఎస్
- దళిత సంఘాల భారీ బైక్ ర్యాలీ
- హైదరాబాద్ తరలిన దళిత, గిరిజన, బహుజనులు
- వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు
- మనువాదం పెను ప్రమాదమన్న మేధావులు

'జైభీమ్ జైభీమ్ జనం గుండె నినాదం.. అందరమొకటై గెలవాలి సమాజం. జైభీమ్.. జైభీమ్ ఒక యుద్ధ నినాదం.. అందరి కోసం అది పోరు ప్రవాహం' అంటూ ఊరూవాడా మార్మోగింది. రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, సాంఘీక సంస్కర్త అందరివాడైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించింది. గుండెల్లో నిండి ఉన్న అంబేద్కర్‌ను స్మరిస్తూ జనం పండుగా ఉత్సవాలు నిర్వహించింది. అంబేద్కర్‌ను స్మరిస్తూనే మనువాదాన్ని మట్టుపెట్టడం కోసం సమరం సాగించాలని మేధావులు, నాయకులు పిలుపు నిచ్చారు. విగ్రహాల ఆవిష్కరణ, పూలమాలలేసి నివాళులర్పించారు. బైక్ ర్యాలీలు, ఊరేగింపులు, రక్తదాన శిబిరాలు, సహపంక్తి భోజన కార్యక్రమాలు నిర్వహించారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. మూడు జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వం అధికారంగా నిర్వహించిన వేడుకలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలు పాల్గొన్నాయి. ఆయా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు జయంతి వేడుకల్ని నిర్వహించాయి. ప్రతి ఏటా మాదిరి కాకుండా ఈ సారి ప్రతి ఒక్కరూ అంబేద్కర్‌ను స్మరించుకోవడం ప్రత్యేకంగా కనిపించింది. ముఖ్యంగా హైదరాబాద్‌లో 125 అడుగుల ఎత్తైన విగ్రహావిష్కరణ జరగడం అందరిలో ఉత్సాహం నింపింది. మరో పక్క పొంచి ఉన్న మనువాద ప్రమాదం రీత్యా సామాజిక శ్రేణులంతా సంఘటితమయ్యేందుకు సన్నద్ధమైన తీరు ప్రత్యేకతను సంతరించుకుంది. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ చేపట్టిన పూలె, అంబేద్కర్ సందేశ్ యాత్రకు విశాల మద్దతు లభించిన తీరు చూస్తే సామాజిక శ్రవంతిలో మనువాద వ్యతిరేకత స్పష్టమవుతోంది. సీఐటీయూ చేపట్టిన సామాజిక న్యాయ పాద యాత్రలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొంది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోనూ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ప్రత్యేకంగా జరిగాయనే చెప్పాలి. వామపక్షాలు, బీఆర్ఎస్‌తో పాటు పార్టీలకు అతీతంగా పనిచేసే దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ, మహిళా, యువజన, విద్యార్థి, ఉద్యోగ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. మండల, పట్టణ, గ్రామ, జిల్లా కేంద్రాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద పండగ వాతావరణం నెలకొంది. బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్న నేపథ్యంలో ఉద్యోగాలుండవని, ఉన్నా రిజర్వేషన్లు అమలు కావనే విషయాలపై అంబేద్కర్ జయంతి సందర్భంగా చర్చ జరిగింది. మేధావులు, నా యకుల ఉపన్యాసాల్లో రాజ్యాంగ పరిరక్షణ, మనువాద ప్రమాదం, ప్రయివే టీకరణ, మతోన్మాదం అనే అంశా లు ప్రస్తావనలోకి వచ్చాయి. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని, రిజర్వేషన్లు రద్దు చేస్తామని, ఒకే మతం ఉండాలని చెబు తున్న బీజేపీ పార్టీ వెనకాల ఉన్న సామాజిక వర్గాలు బయటికి రావాలని సంగారెడ్డిలో జరిగిన సభలో పలు వురు దళిత నాయకులు పిలుపు నిచ్చారు. అంబేద్కర్ విమర్శించిన సంప్రదా యాలు, సంస్కృతిని మహొ న్నతమైనవిగా భావించే వారికి ఇప్పుడు ఆయన ఎలా ప్రీతిపా త్రుడు అయ్యారో చెప్పాలంటూ కేవీపీఎస్, ఇతర దళిత, గిరిజన, బీసీ సంఘాల నాయకులు మనువాదుల్ని ప్రశ్నించారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సంగారెడ్డి జిల్లాలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ప్రాంతంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల లేసి నివాళులు అర్పించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అనుబంధ యూనియన్లు వేడుకలు జరుపాయి. సంగా రెడ్డి జిల్లాలో సీబీఎల్ ఎంప్లా యి యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఐటీ యూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పాల్గొన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన సహపంక్తి భోజన కార్యక్రమంలో రాములుతో పాటు సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీ.మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లిలో అంబేద్కర్ జయంతి జరిపి సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్, జిల్లా కార్యదర్శి జి.సాయిలు పాల్గొన్నారు. సీపీఎం జిల్లా కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతిని జరపగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పాల్గొన్నారు. పటాన్‌చెరు, జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్‌తో పాటు మెదక్, నర్సాపూర్, గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్ ప్రాంతాల్లో సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. సంగారెడ్డిలో అన్ని దళిత సంఘాలు ఐక్యంగా భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాది మంది అంబేద్కరిస్టులు, దళితులు, నాయకులు, మేధావులు పాల్గొన్నారు. సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు, ఇతర ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు వేడుకల్లో పాల్గొని నివాళులర్పించారు.

హైదరాబాద్‌కు తరలిన దళితులు

హైదరాబాద్‌లో 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ హాజరైన సభకు సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల నుంచి దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు పెద్ద ఎత్తున తరలిపోయారు. అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించి సభలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీగా జన సమీకరణ చేసింది. దళిత బంధు ఇతర పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీలకు వివిధ సంక్షేమ పథకాల్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. వాటన్నింటి కంటే భారీ విగ్రహావిష్కరణ కార్యక్రమం సామాజిక శ్రేణుల్లో పెద్ద స్పందన వ్యక్తమవుతోంది. యువకులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మేధావులు, మహిళలు పార్టీలకు అతీతంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణకు వెళ్లారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు పోరాడదాం



నవతెలంగాణ-పటాన్‌చెరు

భారతరత్న బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పీ.పాండురంగా రెడ్డి పిలుపునిచ్చారు. పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో భారతరత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాండ్విక్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పి. పాండురంగా రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణమే కాకుండా అంతకు పూర్వమే కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. మహిళలకు విద్య, ఆర్థిక సమానత్వం కొరకు నిరంతరం పాటుపడిన మహొన్నత వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగం ప్రకారం స్వతంత్రంగా వ్యవహరించవలసిన న్యాయ వ్యవస్థ, ఎలక్షన్ కమిషన్, సి.బి.ఐ లాంటి సంస్థలను నేటి ప్రభుత్వాలు నిస్సిగ్గుగా తమకు అనుకూలంగా దుర్వినియోగం చేస్తున్న ప్రస్తుత తరుణంలో రాజ్యాంగ స్ఫూర్తి ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి భారత పౌరుడికీ ఉన్నదన్నారు. అంబేద్కర్ ఆశయాలు, ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాల అమలుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు ఎమ్. మనోహర్, ఎ. వీరారావు, హెచ్. వెంకట్రావు, వి. సదాశివ రెడ్డి, కమిటీ సభ్యులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్రానికే న్యాయం చేయలే.. దేశంలో ఏం చేస్తావ్

ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

రాష్ట్రానికే న్యాయం చేయలేని సీఎం కేసీఆర్ దేశంలో ఏం చేస్తారని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మంచిర్యాల బయలుదేరిన ఎంపీకి గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు ప్రజ్ఞాపూర్ హరిత రెస్టారెంట్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మసిపూసి మారేడుకాయ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులకు భృతి ఇస్తానని హామీ ఇచ్చిన సంగతి మరిచారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలను అప్పుల ఊబిలోకి సీఎం కేసీఆర్ నెట్టేసిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. కుటుంబ పరిపాలనతో రాష్ట్ర ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ రాష్ట్ర ప్రభుత్వం పని కాదా అని ప్రశ్నించారు. ఎన్నో మోసాలు చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లాలో రాళ్ల వర్షం పడి రైతులకు ఎంతో నష్టం వాటిల్లితే ఏ ఒక్క నాయకుడు వచ్చి పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ నాయకులు బీరం ఐలయ్య పంజాల రవీందర్‌గౌడ్, అజ్గర్, తీగుల్ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, నర్సింలు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను సమాధి చేస్తున్న బీజేపీ



నవ తెలంగాణ-దుబ్బాక

ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సమానత్వం, సామాజిక న్యాయం వంటి పునాదులపై రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలను ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రజల మధ్య కుల మత విద్వేషాలు లేపుతూ సమాధి చేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు జి భాస్కర్ విమర్శించారు. కుల,మత,వర్ణ వ్యవస్థ నిర్మూలన కోసం అంబేద్కర్ పోరాడితే దానికి భిన్నంగా చాతుర్వర్ణ వ్యవస్థను అమలు చేసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అంబేద్కర్ ఆశయాలను సమాధి చేస్తున్న ఆర్ఎస్ఎస్, మతోన్మాద బీజేపీ విధానాలను ప్రతిఘటించేందుకు పోరాటాల్ని ఉధృతం చేయాలన్నారు. సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, బత్తుల రాజు, నాగరాజు, శ్రీనివాస్, స్వామి, బాలరాజు ఉన్నారు.

వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లా యువజన, క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు-2023 నిర్వహించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి నాగేందర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని గ్రామీణ ప్రాంతములలో 2023, మే 1 నుండి 31 వరకు 14 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలబాలికలకు వివిధ క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు (నాన్ రెసిడెన్షియల్) నిర్వహించుటకు సీనియర్ క్రీడాకారులు/జాతీయ స్థాయి క్రీడాకారులు / వ్యాయామ ఉపాధ్యాయులు నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. సీనియర్ క్రీడాకారులు/జాతీయ స్థాయి క్రీడాకారులు ఐతే వారు సాదించిన ప్రగతికి సంబందించిన ధ్రువపత్రముల కాపీలను కూడా దరఖాస్తు వెంట జత పరచాలని, ఒక్కొకరు ఏదేని ఒక్క క్రీడకు మాత్రమే శిక్షణ ఇచ్చుటకు దరఖాస్తు చేసుకొవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతములలో స్థానికంగా వుండి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించగలిగి వారు, నిర్వహించదలచిన క్రీడాంశము, ప్రదేశము గ్రామము క్రీడా వివరములు మరియు మొబైల్ నెంబర్ తో కూడిన దరఖాస్తు చేసుకొవాలని, దరఖాస్తులు జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయము, గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో ఈ నెల 20 సాయంత్రం 5 గంటలలోగా అందించాలని, ఇతర వివరాలకు 7780577861, 9014580816లలో సంప్రదించాలని కోరారు.

రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న కేంద్రం

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



నవతెలంగాణ-చేర్యాల

భారత రాజ్యాంగ హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని చేర్యాల పట్టణ కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అందె అశోక్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం కుల వివక్షకు వ్యతిరేకంగా అంటరాని తనాన్ని రూపుమాపి ఎన్నో ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని నిర్మించి అణగారిన వర్గాలకు రిజర్వేషన్ల ద్వారానే న్యాయం చేకూరుతుందని చట్టాలు కల్పించి భారత రాజ్యాంగాన్ని నిర్మించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే అభివృద్ధి సాధ్యమని ముందే తెలిపిన మహొన్నతమైన వ్యక్తి అని, రాజ్యాంగ హక్కులను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్యపట్టణ కార్యదర్శి ఉడుగుల శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గూడెపు సుదర్శన్, ఇప్పకాయల వెంకటేశం, రంగు రాజయ్య ఎండీ. షాదుల్లా, ముస్త్యాల శంకరయ్య గజ్జల సురేందర్, రాములు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు అనుసరణీయం



- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు









నవ తెలంగాణ - సిద్దిపేట

సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ ఆలోచనలను అమలు చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో దళిత, గిరిజనుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తో కలిసి మంత్రి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం చేతుల మీదుగా ఆవిష్కరించుకుంటున్నామని, చిన్న రాష్ట్రాల ఏర్పాటు అంబేద్కర్ మూలంగానే జరిగినట్లు తెలిపారు. విద్య అభివృద్ధి కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశామన్నారు. ఆర్థిక సమానత్వం కోసం దళిత బంధును అమలు చేశామన్నారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకుంటూనే అక్కడ భారీ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని, అమరవీరుల స్మారక స్తూపాన్ని, నిరంతరం వెలిగే జ్యోతిని ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. సొంతింటి నిర్మాణం కోసం సహకారం అందిస్తామన్నారు. అంతకు ముందుకు కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ ఎంతకాలం బతికామన్నది కాదు.. ఎంత గొప్పగా బతికామన్నదే గొప్ప విషయమని, అది అంబేద్కర్ జీవిత విధానం ద్వారా తెలిసిందన్నారు. కులాంతర వివాహాలు, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్లు, సబ్సిడీ చెక్కులను మంత్రి చేతులుగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, కౌన్సిలర్లు సాకి బాల్ లక్ష్మి ఆనంద్ ,నాయని చంద్రం, గ్యాదర్ రవీందర్, ప్రజాప్రతినిధులు, నాయకులు రామస్వామి, నారాయణ, కనకయ్య, మహంకాళి, రవీందర్ రెడ్డి, పాల సాయిరాం, జిల్లా అధికారి కవిత, అధికారులు మల్లేశం, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్ : తెలంగాణ రాష్ట్రం సాధన తో పాటు ఈరోజు అనుభవిస్తున్న అధికారాలు అంబేద్కర్ ఇచ్చినవేనని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీష్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, ఎంపీపీలు లకావత్ మానస సుభాష్, మాలోతు లక్ష్మీ బీలు నాయక్, జెడ్పిటిసి భూక్య మంగ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఐలేని అనిత, కౌన్సిలర్లు భోజు రమాదేవి రవీందర్, బొజ్జ హరీష్, దళిత సంఘాల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్‌లో ఎంపీపీ లకావత్ మానససుభాష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కుమారస్వామి, ఎంపీఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: అంబేద్కర్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట పాత బస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, సింగిరెడ్డి నవీన దాసరి ప్రశాంత్, శిరీష సంజీవ్ రంజిత్ రెడ్డి ఆంజనేయులు రవీందర్ రెడ్డి బాలమణి పాల్గొన్నారు.

నవ తెలంగాణ మెదక్ టౌన్ : అంబేద్కర్ ఆశయాలను ఆరెస్సెస్, బీజేపీ సమాధి చేస్తున్నాయని సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం తెలిపారు. సీపీఎం ఆధ్వర్యంలో మెదక్‌లోని కేవల్ కిషన్ భవనంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎ.మల్లేశం మాట్లాడుతూ హిందూ రాష్ట్రం ఏర్పడితే దేశ సమైక్యతకు గొడ్డలిపెట్టు అని అంబేద్కర్ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. నేడు దేశంలో జరుగుతున్నది అంబేద్కర్ ఆలోచనలకు భిన్నమన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే నర్సమ్మ బి బసవరాజ్, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, నాయకులు లచ్చ గౌడ్, షౌకత్ అలీ, అజయ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు బడుగు బలహీన వర్గాల తో పాటు అణగారిన ప్రజలు ఏకం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి, మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలో దాసరి కళావతి, మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విశిష్టతను తగ్గించి మనువాదాన్ని ముందుకు తేవాలని, భారతదేశ లౌకికత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని మంట కలపాలని, మతోన్మాద విధానాలను అనుసరించేందుకు కేంద్ర పాలకులు చూస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ కలలుగన్న తీరు అమలు కావడం లేదని, దళితుల అణగారిన వర్గాల అభ్యున్నతి ని పాలకులు పట్టించుకోవడంలేదని, దళితులు, కార్మికులు, కర్షకులు, వృత్తిదారులు ఏకమై అంబేద్కర్ కలలుగన్న దళితుల అభ్యున్నతి కోసం కుల మతాల అడ్డుగోడలను ఛేదించి పోరాటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండ కింది అరుణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు, పట్టణ మాజీ కార్యదర్శి పోలోజు శ్రీహరి, శాఖ కార్యదర్శులు ఇప్పకాయల శోభ, ఆముదాల నర్సిరెడ్డి, ముస్త్యాల ప్రభాకర్, బొంగోని భాస్కర్, బుట్టి చందు,నూర్జీ, ఎర్రబోసు అశోక్, బోయిని మల్లేశం, మేడిపల్లి చందు, రేపాక కుమార్, గుండ్ల రవీందర్, యాడారం బ్రహ్మయ్య, చిమ్మ రవి, బైర అనిల్, పడమటి కొమ్ము అశోక్, మేడిపల్లి లక్ష్మణ్, కర్ణ కంటి నాగరాజు, తరిగొప్పుల సహదేవులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు జమిలి పోరాటాలకు సిద్ధం కావాలి

- అంబేద్కర్ చొరవతో కార్మిక చట్టాలు
- రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తున్న బిజెపి
- మనువాదానికి వ్యతిరేకంగా సమరశీలంగా ఉద్యమించాలి
- సీబీఎల్‌లో అంబేద్కర్ జయంతి
- సహపంక్తి భోజనలో పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు





నవతెలంగాణ-మెదక్‌ప్రాంతీయ ప్రతినిధి

ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతూనే.. సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలని, రాబోయే కాలంలో జమిలి పోరాటాలు నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. శుక్రవారం శివంపేట మండలంలోని సీబీఎల్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు చుక్క రాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాయడంతో పాటు కార్మిక వర్గానికి మేలు చేకూర్చే విధంగా అనేక చట్టాలను తీసుకురావడంలో కృషి ఎనలేనిదన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యతనిస్తూ రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడం వల్లనే భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో ఐక్యంగా కొనసాగుతోందన్నారు. ప్రపంచంలోకెల్ల అత్యంత మెరుగైన రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడమే కాకుండా దేశ సంపద సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఒకపక్క కార్పొరేట్ శక్తుల లాభాల కోసం అనుకూలమైన విధానాలు తీసుకొస్తున్న బీజేపీ ప్రభుత్వం మరో పక్క మతం పేరిట మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ ప్రజల్లో చిచ్చు రగిలించేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. మూడు వేల సంవత్సరాల నాటి మనుస్మృతిని అమల్లోకి తెచ్చి రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలకు పాల్పడుతుంటే చూస్తూ సహించేది లేదన్నారు. కార్మికులు, కర్షకులు, మహిళలు, యువకులు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఐక్యంగా మనువాదానికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మిక వర్గం ఆర్థిక పోరాటంతో పాటు సామాజిక న్యాయం కోసం జమిలి పోరాటాలు చేయాల్సిన కర్తవ్యం గుర్తించాలని సూచించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా కేంద్రంలో పరిపాలన చేస్తున్న బీజేపీని రాబోయే కాలంలో ఓడించడమే కర్తవ్యంగా పని చేయాలని కోరారు. బీజేపీని ఓడించకపోతే ఈ దేశానికి మనువాదం రూపంలో పెను ప్రమాదం సంభవించే ప్రమాదం ఉందన్నారు వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తులు సంఘటితమై బీజేపీ మతోన్మాదాన్ని మట్టు పెట్టేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సీబీఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వీర మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి, సీబీఎల్ జనరల్ సెక్రెటరీ ప్రసన్నరావు, కాంట్రాక్ట్ లేబర్ జిల్లా కార్యదర్శి కే సురేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగభూషణం, కేవీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాజు, గంగారం, వార్డు సభ్యులు ఈ విఠల్, ఎం మహేష్, నాయకులు సత్యనారాయణ, ప్రేమ్ సాగర్, నరేష్, మల్లేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అడ్డదారిలో ఇసుక దందా

- రామాయంపేటలో గుట్టలుగా ఇసుక దంపులు
- వాల్టా చట్టానికి తూట్లు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

నవతెలంగాణ-రామాయంపేట

రామాయంపేట పట్టణంలో ఇసుకాసురులు బరితెగించారు. అడ్డదారిలో రామాయంపేటకు ఇసుకను తీసుకొచ్చి రోడ్డు పక్కనే గుట్టలుగా పోసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అక్రమ మార్గంలో విక్రయాలు జరిపే వాళ్ల, కనీసం గుట్టు చప్పు డు కాకుండానైన వ్యాపారాలు కానిస్తారు. రామాయంపేట పట్టణంలోని ఇసుక వ్యాపారులు మమ్మల్ని ఎవడేం చేస్తాడు? అన్న చందంగా రోడ్డు పక్కనే గుట్టలుగా ఇసుకను పోసి అమ్మకాలు సాగిస్తున్నారు. రామాయంపేట పట్టణంలోని నిజామాబాద్ రోడ్డు వైపు ముగ్గురు వ్యాపారులు ఈ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా నడిపిస్తున్నారు.





వాల్టా చట్టానికి తూట్లు

రామయంపేట పట్టణంలో అక్రమంగా ఇసుక రవాణా చేసే వ్యాపారులు రామాయంపేట ఉమ్మడి మండల పరిసర ప్రాంతాలలో గల వాగుల నుండి, అటవీ ప్రాంతాల నుండి రాత్రి వేళలో లారీల ద్వారా తీసుకొచ్చి ఇక్కడ నిలువ చేసి విక్రయాలు చేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే పాత వే బిల్లులను చూపించి వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే వే బిల్లులు కూడా వాడుకుంటున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు మిన్నుకుండిపోయారు. దీంతో ఇసుక అక్రమ దందాపై సంబంధిత అధికారులపై కూడా పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి.

ఇసుక దంపులను సీజ్ చేస్తాం

రామయంపేటలో ఇసుక వ్యాపార దుకాణాలను పరిశీలించి సరైన పత్రాలు లేకపోతే ఇసుక డంపులను సీజ్ చేస్తాం. అక్రమ వ్యాపారం చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

- తహసీల్దార్ మన్నన్

అనుమతులు లేవు

రామాయంపేటలో ఇసుక విక్రయాల కోసం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. స్థానికంగా వాగుల నుండి ఇసుకను తీసుకువచ్చి విక్రయిస్తే, వాటిని పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

- మైనింగ్ ఏడి జయరాజు

నవతెలంగాణ 2 సంగారెడ్డి
శనివారం 15 ఏప్రిల్ 2023

'అంబేద్కర్ జీవితం-కార్యచరణ' పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని ఎల్గోయి గ్రామంలో గల అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ యువసేన అసోసియేషన్ అధ్యక్షులు చిరంజీవి ఆధ్వర్యంలో అంబేద్కర్ ఐడియా లాజిక్ సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్లోని హుస్సేన్ సాగర్ తీరాన శుక్రవారం ప్రారంభించనున్న అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ సభకు మండలం నుంచి ఆర్టీసీ బస్సులో పలువురు నాయకులు వెళ్లారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధన్రాజ్, నాయకులు దండు గుండప్ప, వీర్ శెట్టి, నందకుమార్ కుల్కర్ణి, అంజద్, నాగేష్ పాటిల్, గొల్ల విట్టల్, డీలర్ మహబూబ్, యువజన సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నివాళ్లు



నవతెలంగాణ-జోగిపేట

హైదరాబాద్లో శుక్రవారం సీఎం కేసీఆర్ ఆవిష్కరించిన 125 అడుగుల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పండుగలా అంబేద్కర్ జయంతి



ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, తత్వవేత్త, ఆర్థికవేత, తత్వశాస్త్ర పండితుడు, సంఘసంస్కర్త అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఓ పండుగలా జరిగాయి. అంటరానితనం, ఆర్థిక అసమానతల నిర్మూలనకు తన చివరి శ్వాస వరకు పోరా డిన ఆ మహనీయుడి విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. అంబేద్కరుడు కొందరి వాడు కాదు.. అందరి వాడు అని.. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు.

నవతెలంగాణ-పటాన్‌చెరు

భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అంబే ద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పట్ట ణంలోని అంబేద్కర్ విగ్రహాలకు స్థానిక ప్రజా ప్రతిని ధులతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. మనం అనుభవిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలకు అధ్యుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీడీవో బన్సిలాల్, నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, నాయకులు, దళితసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఆనంద్ నగర్ కాలనీ , అమీన్పూర్ మండల పరిధిలోని ఐలాపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాలను స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, దళిత సంఘాల ప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలన్న లక్ష్యంతో.. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఎంపీపీ దేవానందం, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, ఐలాపూర్ సర్పంచ్ మల్లే ష్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతిని ధులు, దళిత సంఘాల ప్రతినిధులు, ఆనంద్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు, పలువురు వక్తలు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారి పక్కన జరిగిన జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం అంబేద్కర్ చేసిన ప్రజాసేవను వివ రించారు. పట్టణంలోని జాతీయ రహదారిపై ఉన్న మరియు మున్సిపల్ కార్యాలయంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలవ ూల వేసి నివాళులు అర్పించారు. చైర్మెన్ మల్కాపురం శివ కుమార్, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు మాంకల్ సుభాష్, అల్లాడి నర్సింలు, ముత్యాల చందు, మురళి కృష్ణ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మొహి ఉద్దిన్, జహీరాబాద్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మోగుల య్యా, పట్టణ మహిళ అధ్యక్షురాలు మంజుల, రామ దేవి, మాజీ కౌన్సిలర్‌లు జైరాజ్, మోతీరామ్, రాములు నేత, పుణ్యమా, సర్ప ంచ్ శంకర్ నాయక్ నాయకులు వైజ్యనాత, ఇజ్రాయేల్ బాబీ, మిథున్ రాజ్, బండి మోహన్, షివప్ప, గణేష్, లవాన్, రాకేష్, చంద్రయ్య, అక్రమ్, వరాలు, కాశీనాథ్, సికెందర్, అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ నాయకులు వై.నరో త్తం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. నాయకులు మహమ్మద్ యూసుఫ్ ముల్తానీ, ప్రేమ్‌దాస్, జైపాల్, రఘు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం పార్టీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు బి.రాంచందర్ మాట్లాడుతూ.. భారతదేశానికి అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. తాను నేరుగా కులవి వక్షను ఎదుర్కొన్నారని, వివక్షత యొక్క బాధలు అనుభవించాడు కాబట్టే కుల వివక్షతను కూకటి వేళ్లతో పీకేయాలని నిర్ణయించి తుది శ్వాస వరకు పోరాడారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాం గం మూలంగానే ఈ దేశం ఐక్యంగా ఉందన్నారు. నాయకులు మహిపాల్, సలీముద్దీన్, ముజాహిద్, ప్రభాకర్, బక్కన్న, నరేష్, లక్ష్మణ్, రాజు, నర్సింలు, పాహిమ్, సంజీవ్ పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వాన్ని బలోపేతం చేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని, సమాన హక్కులనూ పరిరక్షించేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఎంతో దోహదం చేసిందని విద్యుత్ శాఖ ఎడీఈ కె.మధు సూధన్ అన్నారు. శుక్రవారం శ్రామిక్ విజ్ఞాన కేంద్రం, జహీరాబాద్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ అందించిన స్ఫూర్తితో విద్యార్థిని విద్యార్థులు ప్రగతి పథంలో పయనించాలని సూచించారు. ఈ సభలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ శశిధర్ మాట్లాడుతూ.. భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిని రాజ్యాంగం రూపంలో డా.బి.ఆర్.అంబేద్కర్ అందించారని కొనియాడారు. శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ట్రస్టీ సభ్యురాలు డాక్టర్ ఎ.విజయలక్ష్మి మాట్లాడుతూ.. పేదల కోసం, దళితుల కోసం, మహిళల కోసం తన జీవితాన్నీ, ఆరోగ్యాన్నీ పణంగా పెట్టిన మహనీ యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో హైస్కూల్ మరియు కళాశాల స్థాయిలో నిర్వహించిన ఉపన్యాస మరియు క్విజ్ పోటీలలో 60 మంది విజేతలకు మరియు పాల్గొన్న వారికి అతిథులు సర్టిఫికెట్లు మరియు మెమెం టోలు అందజేశారు. సభ ప్రారంభానికి ముందుగా అతిథులు మరియు సభికులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్ట్ బి.రామ చందర్, సంగారెడ్డికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా. రజని, శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి శ్రీ. డా. కె.శివబాబు, ట్రెజరర్ ఎస్. మహిపాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు శ్రీ షేక్ వలి(టీచర్), రామ చంద్రయ్య (టీచర్), వెంక టేశం (ప్రముఖ వ్యాపారవేత్త), శ్రీ చంద్రప్ప (ఆర్ టిసి), ఐ.ప్రతాప్ కుమార్ (లెక్చరర్) శ్రీమతి. శ్వేత, నర్సింలు, అశోక్ సిరిసి, విద్యార్థి నాయకులు రాజేష్, మల్లేష్, చంద్రవర్ధన్, రాఘవేందర్, అతీక్, విష్ణు తదిత రులు పాల్గొన్నారు. 120 మందికి పైగా విద్యార్థులు, యువతీ యువకులు, కార్మికులు హాజరయ్యారు.

జహీరాబాద్ ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ప్రత్యేక ప్రార్థనతోపాటు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో బాబాసాహె విగ్రహం వద్దకు వెళ్లి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్, అహ్మద్ మోయిస్, మహమ్మద్ అయుబ్, ఎజాస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్చార్జి అబ్రహం మాదిగతో పాటు వివిధ సంఘాల నాయకులు, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంగారెడ్డి : స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేకే భవన్‌లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చా లంటూ మూడు వేల క్రితం నాటి మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొస్తున్నదని ఆరోపించారు. సమాజంలో సాటి మనిషిని మనిషిగా చూడలేని మనువాదాన్ని మట్టు పెట్టాలన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులపై దాడి చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేస్తూ.. రిజర్వేషన్లు లేకుండా చేయడం అంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. బాబాసాహెబ్ అంబే ద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగం రిజర్వేషన్లు కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు యాదవ రెడ్డి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు కొత్తపల్లి మహేష్, పార్టీ నాయకులు దత్తు, యం.సాయిలు, లక్ష్మీనారాయణ, మహేందర్, కేవీపీఎస్ నాయకులు ప్రభాకర్, దత్తు, సతీష్, సుమన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై. జ్ఞానమంజరి, నేడు దేశంలో భారత రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరించే సంఘటనలు చాలా జరుగుతున్నాయని, రాజ్యాంగ మూల సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సామ్యవాదం, గణతంత్రం తదితర అంశాలను పక్కదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇవి దేశ ప్రజలకు చాలా చేటు చేసే విధంగా ఉన్నాయని, భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడానికి దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండాలని కోరారు. అదేవిధంగా దేశంలో అమల్లోకి వస్తున్న నూతన విద్యా విధానం 20-20 ని రద్దు చేయాలని, ఈ విధానం ద్వారా విద్య కేంద్రీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ కాబోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కోశాధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శిలు బి. అరుణశ్రీ, సిహెచ్. కృష్ణంరాజు నాయకులు ఆర్. సింహాచలం, జగన్మోహన్, ఏ. వెంకయ్య, విజయనంద్, ఎం. సుచరిత, కృష్ణమూర్తి, విశాలాక్షి, బాలకృష్ణ, రవికుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. అంబేద్కర్ స్ఫూర్తితో నూతన విద్యా విధానం రద్దు కోసం ఉద్యమి ద్దామన్నారు. అంబేద్కర్ కలలు కన్న భారతదేశంలో ప్రతీ ఒక్కరికి విద్య అందే విధంగా ప్రభుత్వాలు పనిచేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సతీష్, శ్రీకాంత్, అరవింద్, వినీషా, రోహిత్, శివకుమార్, సురేష్, అశోక్, నవీన్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని కులబ్‌గూరు పంచాయతీ పరిధిలోని సదాశివనగర్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో జెడ్పీటీసీ సునీత మనోహర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ గణేష్, గ్రామ ఉప సర్పంచ్ ఆశం అలీ, వార్డు సభ్యులు పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నటరాజ్ థియేటర్ పక్కన కల్వకుంట క్రాస్‌రోడ్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షులు ప్రసాది రవిశంకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, కొండాపురం జగన్, శివరాజ్ పాటి ల్, డాక్టర్ అరుణ, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు అశ్వం త్, జిల్లా నాయకులు శ్రీపతి రావ్, మురళీధర్ రెడ్డి,మన్నే రవీం దర్, సంతోషి, సుబ్బలక్ష్మి, వాణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అస్తబల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం అస్తాబల్ నుంచి న్యూ బస్టాండ్ మీదగా ఓల్డ్ బస్టాండ్, అంబేద్కర్ స్టాచ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు శ్యాం సుందర్, తుకారం, శంకర్, హనుమం తరావు, శ్రీనివాస్, వినోద్ కుమార్ బాలరాజ్, గోపాల్, శ్రీకాంత్, కిరణ్‌కుమార్, మహేష్ కుమార్, బాబురావు, బాలకృష్ణ మురళి, అనిల్, అరుణ్ కుమార్, సాయి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శైలజ, జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి, ఎంపీడీవో అంజలీదేవి, ఎంపిఓ అండాలమ్మ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. అలాగే ఖమ్మం పల్లి, చిన్న చేల్మాడ, పెద్ద లోడి, పిల్లోడి, గార్లపల్లి, తక్కడపల్లి, మొద్గుమ్ పల్లి, తాటిపల్లి గ్రామాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేళాసంఘం గ్రామంలో అంబేద్కర్ యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమం చేపట్టాలరు. యూత్ అధ్యక్షుడు తలారి శివకుమార్, కోహిర్ జయరాజ్, మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గత నాలుగేండ్లుగా తమ గ్రామంలో అన్నదాన కార్యక్రమం చేస్తున్నామన్నారు.

కొండాపూర్ : మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రాంచందర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదని.. ఆయన ఒక మానవతావాది, తత్వవేత్త, రచయిత, ఆర్థికవేత్త, న్యాయ నిపుణుడు, బహుభాషవేత్త, తత్వ శాస్త్ర పండితుడు, సంఘ సంస్కర్త, భారతదేశంలో అంటరానితనం, సామాజిక అస మానత నిర్మూలనకు తన జీవితాన్ని అంకితం అని మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. లండన్ యూనివర్సిటీ లైబ్రరీలో ఉన్న పుస్తకాలు మొత్తం చదివిన ఒకే ఒక్కరు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల ఉపాధ్యక్షులు మధుకర్, బాబు రావు, సత్యం, వంశీ, ప్రశాంత్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురం, భారతీ నగర్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు ప్రజా ప్రతినిధులు నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్‌లు మాట్లాడుతూ.. విశ్వవ్యాప్తంగా అత్యంత ప్రజాభిమానం కలిగిన ఏకైక నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొనియాడారు. ఆయన స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు పరమేష్ యాదవ్, గోవింద్ స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సదాశివపేట : అంబేద్కర్ జయంతి వేడుకలను సదాశివపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతాగోపాల్ , మున్సిపల్ కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, మున్సిపల్ కౌన్సిలర్ లు పులిమామిడి రాజు, చౌదరి ప్రకాష్, విద్యాసాగర్ రెడ్డి, గుండు రవి,శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రభు, దళిత సంఘాల నాయకుడు నాగరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేటలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పిం చారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్ మాట్లాడుతూ.. డా. అంబేద్కర్ స్వతంత్ర్య భారతదేశానికి రాజ్యాంగాన్ని రాసి.. బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించారని కొనియాడారు. కానీ నేడు బీజేపీ పాలనలో రాజ్యాంగానికే ముప్పు వాటిల్లితు న్నదని.. ప్రతీ ఒక్కరూ ఐక్యంగా రాజ్యాంగ రక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఎండి షఫీ, పట్టణ కార్యదర్శి పి వినోద, శంకరప్ప, దేవదాస్, నాగేష్, రత్నం, యాకూబ్, లక్ష్మీ, బుజ్జమ్మ అనసూయ, ఎండి ముస్తఫా, బాహుబలి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, సదాశివపేట మున్సిపల్ కౌన్సిలర్ పులిమామిడి రాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 'ప్రతీ పల్లెకు భారత రాజ్యాంగం' అనే నినాదంతో పీఎంఆర్ ఫౌండేషన్ ద్వారా అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు ప్రభు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

జోగిపేట : సీఐటీయూ, కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ, బీఆర్ఎస్, కాంగ్రెస్, వైయస్ఆర్టిపి, బీజేపీ, పోలీస్ శాఖ, ఆస్పత్రి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, మున్సిపల్ కౌన్సిలర్లు, దళిత సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్, ప్రజా దళిత సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో 2 కేరన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి విద్యాసాగర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ ప్రజా సంఘాల నాయకులు వసంత్, మాణిక్యం, డీసీసీబీ మాజీ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు చిట్టిబాబు, సురేంద్ర గౌడ్, నాగరాజు, చందర్, రంగా సురేష్, హరికృష్ణ గౌడ్, దుర్గేష్, నాగరాజు, సీఐ నాగరాజు, ఎస్సై సామ్య నాయక్, వైయస్ ఆర్టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంజీవరావు, సాహసం రాష్ట్ర అధ్యక్షులు ముప్పార ప్రకాష్, మాజీ మార్కెట్ చైర్మన్ నాగభూషణం, మల్లికార్జున్, శివ శేఖర్, వెంకటేశం, సంతోష్, ప్రవీణ్, భీమ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్ : మండల కేంద్రమైన కల్హేర్, సిర్గాపూర్, మీర్‌ఖాన్‌పెట్ మాసన్‌పల్లితో పాటు వివిధ గ్రామాల్లో అంబేద్కర్, దళిత సంఘాలు, కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్దశంకరంపేట ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి, నరసింహారెడ్డి కేవీపీఎస్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. దేశ పురోగమనానికి పునాదులు వేసిన అంబేద్కర్ సేవలను, రాజ్యాంగ ఫలాలను, హక్కులను గుర్తు చేసుకున్నారు. జిల్లా కోఆప్షన్ సభ్యులు అలీ, సర్పంచ్‌లు లక్ష్మి బాలయ్య, సంజీవరెడ్డి, చీటీ కమలమ్మ, నేరుడి భాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్ శివ రాంపల్లి లక్ష్మి, సీనియర్ దళిత బహుజన నాయకులు దేవదాస్, గంగారాం, మండల కో ఆప్షన్స్ సభ్యులు గని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచయ్య, ఉప సర్పంచ్ సాయిలు, కేవీపీఎస్ మండల ఉపాధ్యక్షులు బాబురావు,సాయిలు, అబ్రహం, ఎల్లయ్య రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాచేపల్లిలో అంబేద్కర్ చిత్రపటానికి బాచేపల్లి పీఏసీఎస్ చైర్మన్ పి.సంగారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ అందరి వాడు అన్నారు. ప్రపంచమే గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రచించాడని కొనియాడారు. యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి, ప్రవీణ్‌గౌడ్, అంబేద్కర్ సంఘం నాయకులు డేవిడ్, ప్రవీణ్, అశోక్,సోలోమోన్, అంబేద్కర్ వాదులుపాల్గొన్నారు.


పటాన్‌చెరు


జహీరాబాద్


అమీన్‌పూర్


రామచంద్రాపురం


సంగారెడ్డి


సంగారెడ్డి



సంగారెడ్డి


జహీరాబాద్


జహీరాబాద్


సంగారెడ్డి


సంగారెడ్డి


జోగిపేట


జహీరాబాద్


సదాశివపేట


సదాశివపేట


కొండాపూర్


కల్హేర్


కల్హేర్


మునిపల్లి


మునిపల్లి



మంజీరా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

మహనీయుడు భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని శుక్రవారం మంజీరా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవన్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి మంజీరా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంజీరా స్పోర్ట్స్ క్లబ్ సంగారెడ్డి అధ్యక్షులు జీ. మణయ్య, కే విట్టల్, బ్రహ్మంచారి, శ్రీనివాస్ కులకర్ణి, సత్యనారాయణ గౌడ్, నవీన్ చంద్, నవాజ్, మచ్చేందర్, సురేష్ కుమార్, డాక్టర్ కొప్పెరి వెంకట హరి హర కిషన్ తదితరులు పాల్గొన్నారు.

గాయని శర్వాణికి మరోసారి వరించిన అవార్డు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ గాయని శర్వాణికి శుక్రవారం సికింద్రాబాద్‌లోని లయన్స్ భవన్ లో ఉత్తమ గాయని అవార్డును ప్రదానం చేశారు. శుక్రవారం లయన్స్ కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో లయన్ పరమేశ్వరా చారీ, రామ్ ఫణీంద్ర రావుల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగింది. శర్వాణి గతంలో పాడుతా తీయగా, సరిగమప లిటిల్ చాంప్స్ లాంటి ప్రముఖ టీ వీ కార్యక్రమాలలో పాల్గొన్నారు. కళాఉత్సవ్ స్టేట్ లెవెల్ మొదటి బహుమతి, విశ్వ కళా యజ్ఞం అవార్డు, మెదక్ జిల్లా కలెక్టర్‌చే ఉత్తమ గాయని అవార్డు, మహిళ దినోత్సవం నాడు సుష్మా స్వరాజ్ అవార్డ్, మెదక్ ఎమ్మెల్యే చేత కూడా అవార్డులను పొందారు. శర్వాణి తెలుగు చలన చిత్రాలలో కూడా పాటలు పాడారు. ప్రస్తుతం జీ టీవీ వారి స రీ గ మ ప చాంపియన్ షిప్‌లో కూడా పాల్గొంటున్నారు.

కార్యకర్తలకు అండగా సభ్యత్వ బీమా



ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

కార్యకర్తలకు అండగా టీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. టీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసుకొని చనిపోయిన కార్యకర్తకు మంజూరైన రూ.2లక్షల చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు శుక్రవారం నారాయణఖేడ్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మండల పరిధిలోని మండల పరిధిలోని వీరోజిపల్లి గ్రామానికి చెందిన పల్లెబోయిన రాములు మరణించడంతో వారికి పార్టీ సభ్యత్వం తరపున మంజూరైన చెక్కును అతని భార్య పి.శోభకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, మండల రైతుబంధు అధ్యక్షులు సురేష్ గౌడ్, నాయకులు కిషన్, రవిందర్, అమర్నాథ్, తదితరులున్నారు.

దేశానికే మార్గదర్శకం అంబేద్కర్

నవతెలంగాణ-మెదక్ టౌన్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిన్నతనం నుంచి అనేక వివక్షతలు, అవమానాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శకం చేశారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. అయన ఏ ఒక్క వర్గానికి పరిమితం కాదని, ప్రతి వర్గం లో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించి, సమాజంలో ఉన్న అసమానతలు తగ్గించేందుకు ఎంతో కృషి చేశారన్నారు. వారు చూపిన సన్మార్గంలో నడుస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక జికెఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, డిఎస్పీ సైదులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా మార్గదర్శకం చేశారన్నారు. డిఎస్పీ సైదులు మాట్లాడుతూ ఉన్నత శిఖరాలలో ఉన్న వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ఆశయ సాధన కోసం ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భగా వ్యాసరచ, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. అదేవిధంగా జై



భీమ్ సంఘం నుంచి సామాజిక సేవా కార్యక్రమాలలో విశిష్ట సేవలు చేసిన సామాజిక కకార్యకర్తలను శాలువా, జ్ఞాపికలతో వారు సన్మానించారు. గురుకుల పాఠశాలల విద్యార్థినులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి విజయలక్ష్మీ, ఆర్డిఒ సాయి రామ్, టియెన్జీవో అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు సంజీవ్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి హరి ప్రసాద్, కన్వీనర్ సామెల్, సభ్యులు దుర్గయ్య, బిసి సంఘం అధ్యక్షులు మెట్టు గంగా రామ్, బొందుగుల నాగరాజ్, మురళి, విద్యార్థిని, విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



నవతెలంగాణ-నర్సాపూర్ : శివంపేట మండల పరిధిలోని జగ్గయ్య తండాకు చెందిన దేవా సత్ లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా శుక్రవారం జగ్గయ్య తాండాకు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి. తన వంతు సాయంగా ఐదువేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీతారాం తండా సర్పంచ్ సోని రవి నాయక్, శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, తండావాసులు రాజేందర్ నాయక్, లింగం నాయక్, రవీందర్ నాయక్, భాస్కర్ నాయక్, తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి



ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మాసాయిపేట మండల పరిధిలో రామంతపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారి 44 ప్రక్కన రామంతపూర్ తాండ చుట్టుపక్కల గ్రామాల యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది . శుక్రవారం నరసాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకిటి సున్నిత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ , ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు రైతు సంఘం కమిటీ సభ్యులు స్థానిక సర్పంచ్ ప్రణతి వేణుగోపాల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సంఘ సేవకులు టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని కులమతాలకతీతంగా సీఎం కేసీఆర్ ముందుకు నడిపిస్తున్నారన్నారు. మంత్రి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడారు. అంబేద్కర్ లేకపోతే తెలంగాణ లేదదన్నారు. ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ ఏర్పాటు అయిందని కొనియాడారు. మండల కేంద్రంలో వెల్దుర్తి యువజన సంఘం ఆధ్వర్యంలో జై భీమ్ అంటూ వీధి వీధిన తిరుగుతూ అంబేద్కర్ కొనసాగిద్దాం అంటూ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు అనధికారులు పాల్గొన్నారు

దేశానికి అంబేద్కర్ ఆదర్శప్రాయుడు



అంబేద్కర్ బాటలోని సమాజం నడవాలి

సివిల్ జడ్జి అనిత

నవతెలంగాణ-చిలిపిచెడ్

దేశానికి అంబేద్కర్ ఆదర్శప్రాయుడని అంబేద్కర్ బాటలోని సమాజం నడవాలని నర్సాపూర్ సివిల్ జడ్జి అనిత అన్నారు. శుక్రవారం చండూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జరిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశానికి ఉపయోగపడే విధంగా అందరూ శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని నర్సాపూర్ కోర్టు న్యాయమూర్తి అనిత సూచించారు. గ్రామానికి విచ్చేసిన న్యాయమూర్తి అనితకు గ్రామస్తులు డప్పుచప్పులతో స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదవాలని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాలు సమానంగా చట్టాన్ని రూపొందించారని ఆమె అన్నారు. ఇంగ్లీష్ మీడియం చదువుకోవడం వల్ల దేశంలో ఎక్కడైనా స్థిరపడవచ్చని ఆమె తెలిపారు. వేలిముద్రలు మానివేసి సంతకాలు నేర్చుకోవాలని ఆమె సూచించారు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎస్సై మహమ్మద్ గౌస్, ఎంపీడీఓ శశిప్రభ, జగన్ రెడ్డి , ఉప సర్పంచ్ రాజ్ కుమార్, నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు భూమయ్య, సభ్యులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నార్సింగి

సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లో జరుపుతున్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ విష్కరణ కార్యక్రమానికి నార్సింగి మండల ఎంపిపి సబిత అధ్యక్షతన మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మైలారం బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్‌లో స్థాపించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం దేశానికే ఆదర్శమని, ఆయన రాసిన రాజ్యాంగం మూలంగా అన్ని కులాల వారికి ఉద్యోగాలు పదవులు లభిస్తున్నాయన్నారు. కుల మత భేదాలు రూపుమాపడంలో ఆయన కృషి వెల కట్టలేనిదని అన్నారు. అంబేద్కర్ వాదాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపిపి సబిత, మైలరం బాబులతో పాటు రైతు బంధు కో ఆర్డినేటర్ లింగా రెడ్డి, ఎంపీటీసీ సత్యనారాయణ, సర్పంచులు మల్లేశం, షేక్ షరీఫ్, చత్రియ నాయక్, మాజీ సొసైటీ చైర్మన్ తౌర్య నాయక్, నాయకులు జీవన్, విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలివెళ్లారు.

అంబేద్కర్ మనుమడికి ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డిని పరిచయం చేసిన సీఎం కేసీఆర్



నవతెలంగాణ-హవేలి ఘనపూర్

హైదరాబాద్‌లో స్థాపించిన ప్రపంచం లోనే అతిపెద్దదైన 125 అడుగుల ఎత్తైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్‌తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా సీఎం కేసీఆర్ మా తమ్ముడు అంటూ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిని అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్‌కు పరిచయం చేశారు. ఈ మేరకు ఆయన సుభాష్ రెడ్డిని ఎంతో ఆప్యాయంగా పలకరించారు. భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్‌ను కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానని సుభాష్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వల్ల తనకు ఈ అవకాశం లభించిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

పిడుగుపాటుకు మూడు పశువులు మృతి



నవతెలంగాణ-మెదక్ డెస్క్

పిడుగుపాటుకు మూడు పశువులు మృతి చెందిన సంఘటన రేగోడ్ మండలంలోని జగిర్యాల గ్రామంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. గ్రామస్తులు, బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జగిర్యాల గ్రామానికి చెందిన బోయిని భూమయ్యకు చెందిన రెండు ఆవులు, ఒక ఒక దూడ, ఇంటి దగ్గర ఉన్న కొటంలో ఉన్న పశువులపై ఉరుములు మెరుపులతో పిడుగు పడడంతో అక్కడికక్కడే మూడు పశువులు మృతి చెందినట్లు తెలిపారు. సుమారు లక్ష వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం తరపున నష్ట పరిహారం చెల్లించాలని బాధితులు కోరుతున్నారు.

భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి





నవ తెలంగాణ-మెదక్ టౌన్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రజలందరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు సామాజిక సంఘాల నాయకులతో కలిసి జై భీమ్ నినాదం చేశారు. అనంతరం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఆయన నిలువెత్తు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి కొబ్బరికాయ కొట్టి అంబేద్కర్ చిత్రపటానికి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి, మెదక్ డిఎస్పి సైదులు, మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ రావు, సర్పంచ్ శీను నాయక్, మెదక్ పట్టణం టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్, వాణిజ్య పన్నుల అధికారి జెల్లా సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ గోపాలరావు, సర్పంచులు శీను నాయక్, టీఎన్జీవో పట్టణ నాయకుడు రాము గౌడ్ తదితర సామాజిక సంఘాల నాయకులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, ఎంపీటీసీ సుజాత మల్లేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం వల్లనే అన్ని కులాల వారికి కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు పదవులు లభిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షులు తోంట స్వామితో పాటు మ్యాతరి సిద్దిరాములు, ఉబ్బడిగల్ల బాలరాజు, చంద్రం, ప్రభాకర్, భూపాల్ మాజీ టెలికాం బోర్డు మెంబర్ అంచనూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పెద్దశంకరంపేట మండలంలోని ఆయా గ్రామాలలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, సమ సమాజ స్థాపనకు అంబేద్కర్ చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, సుభాష్ గౌడ్, మురళి పంతులు, ఆర్ఎన్ సంతోష్, బీజేపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు కోణం విట్టల్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

నవ తెలంగాణ-నర్సాపూర్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో పలువురు నాయకులు , సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ మల్లేశం, సేవ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరా రెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమంతు, వెంకటరమణ రావుతోపాటు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.


నవతెలంగాణ - నిజాంపేట

మెదక్ జిల్లా:నిజాంపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్132వ జయంతి వేడుకలను ప్రజా ప్రతినిధులు దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, ఇన్చార్జ్ ఎంపీడీవో రాజేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పాత బస్టాండ్ సమీపంలోగల అంబేద్కర్ విగ్రహానికి తహసీల్దార్ గంగా ప్రసాద్, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మీ నరసింహులు, ఎంపీటీసీలహరి కృష్ణారెడ్డి మాల మహానాడు మండలాధ్యక్షుడు బండారి చంద్రయ్య,, గ్రామ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, అంబేద్కర్ యూత్ దళిత సంఘాల సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ సృష్టికర్త నిర్మాత ప్రపంచ మేధావి, బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ









గంగాధర్ గౌడ్, గేమ్‌సింగ్, ఎంపీటీసీ బాల్‌రెడ్డి, సురేష్, మండల కోఆప్షన్ సభ్యుడు గౌస్, కార్యదర్శిలు నర్సింలు, ప్రశాంత్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి, లక్ష్మీ నర్సింలు, బీజ్జాసంపత్, రంజిత్ గౌడ్, ఆకుల మహేష్, గర్గుల శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకులు తమ్మలి రమేష్, సుధాకర్,, అంబేద్కర్ యూత్ సభ్యులు టాంకరి లక్ష్మణ్, గుడ్ల శ్రీకాంత్, ప్రశాంత్, చంద్రయ్య, బండారిఎల్లం, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొల్చారం

మండల కేంద్రం కొల్చారంతోపాటు అన్ని గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొల్చారం మండలం పైతర గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్సీసెల్ మెదక్ జిల్లా కార్యదర్శి మరెళ్ళి అనిల్ మాట్లాడారు. రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు కొనసాగుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు వెల్మకన్నె సంతోష ఎల్లేశం, ఎంపీటీసీ ఆరట్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE
HON'BLE JUNIOR CIVIL JUDGE
AT ZAMEERABAD
I. A. NO. 526 OF 2022
IN
O.S.NO. 163 OF 2022

Between :
Smt K. Punya Lakshmi ...Petitioner/ Plaintiff
AND
S. Narayana Reddy & others ...Respondent /Defendants No.1 and 3, 4

NOTICE

To
1. S. Narayana Reddy S/o. Late Nagi Reddy Aged about 65 years, Occ: Business, R/o. 3-87, Chiragpally (V), Zaheerabad (M), Sangareddy (D).
2. S. Sangareddy S/o. Late Nagi Reddy Aged about 62 years, Occ: Business, R/o. 3-87, Chiragpally (V), Zaheerabad (M), Sangareddy (D).
3. Smt G. Padma W/o. Shankar Reddy Aged about 58 years, Occ: house hold, R/o. 4-14, Chiragpally (V), Zaheerabad (M), Sangareddy (D).

Please take notice that, the plaintiffs have filed the suit for partition & separate possession of the suit schedule properties situated at Chiragpally (V), Zaheerabad (M), Sangareddy Dist., and the plaintiff filed vide I.A No. 526 of 2022 to appear the Respondent No.1 and 3, 4 the respondent No. 1 and 3,4 notices was not served. Hence the Hon'ble court order for publication of your appearance on 21-04-2023 other wise the court will decide the matter on merits

//BY ORDER OF THE COURT//
(G. NAGSHETTY)
(VENKATESH. RALLA)
Advocate, Sangareddy
Cell No.9440702856

Date: 14-04-2023

నవ తెలంగాణ రిపోర్టర్‌పై దాడి అమానుషం

టీయుడబ్ల్యూజే సభ్యులు

నవతెలంగాణ-నిజాంపేట

వార్త సేకరణలో భాగంగా నిజాంపేట మండలానికి చెందిన 'నవ తెలంగాణ" రిపోర్టర్ బండారి చంద్రయ్య, తిప్పనగుల్ల గ్రామానికి సంబంధించిన వార్తను రాయగా అట్టి వార్తను తిప్పనగుల్ల గ్రామస్తులు తప్పుగా అర్థం చేసుకుని అసలు వార్తను చదవకుండానే అతనిపై దాడి చేశారు. బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో దాడి చేసిన వ్యక్తులపై ఫిర్యాదు చేశారు. టీయూడబ్ల్యుజే రామాయంపేట జర్నలిస్టులు సంఘీభావం తెలిపారు. దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిజి శ్రీనివాస్ శర్మ, రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బసన్నగారి మల్లేశం, కోశాధికారి దేవరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు పాతూరి రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్ : వార్త సేకరణలో భాగంగా నిజాంపేట మండలానికి చెందిన నవ తెలంగాణ రిపోర్టర్ బండారి చంద్రయ్య, తిప్పనగుళ్ల గ్రామానికి సంబంధించిన వార్తను రాయగా అట్టి వార్తను తిప్పనగుల్ల గ్రామస్తులు తప్పుగా అర్థం చేసుకుని అతనిపై దాడి చేయడాన్ని టీయూడబ్ల్యుజే రామాయంపేట జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిజి శ్రీనివాస్ శర్మ, జిల్లా కోశాధికారి దేవరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు పాతూరి రమేష్ గౌడ్,



రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బసన్న గారి మల్లేశం, భాగయ్య, సత్యనారాయణలు వారు డిమాండ్ చేశారు.

నవతెలంగాణ-మెదక్ రూరల్ : నిజాంపేట మండలానికి చెందిన నవ తెలంగాణ రిపోర్టర్ బండారి చంద్రయ్యపై తిప్పనగుళ్ల గ్రామస్తులు దాడి చేయడాన్ని టియుడబ్ల్యూజే నాయకులు ఖండించారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిజి శ్రీనివాస్ శర్మ, జిల్లా కోశాధికారి దేవరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు పాతూరి రమేష్ గౌడ్, రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బసన్న గారి మల్లేశం, లక్ష్మయ్య మల్లేశం, శ్రీనివాస్‌లే రిపోర్టర్‌పై దాడి చేయడాన్ని ఖండిస్తూ, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మెదక్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టు చంద్రంపై అకారణంగా దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్ జనరల్ సెక్రెటరీ ప్రసాద్ ఓ ప్రకటనలో ఖండించారు.

లాబరేటరీ ఎక్విప్మెంట్ వేలం

నవ తెలంగాణ-మెదక్ టౌన్ : స్థానిక మహిళా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిరుపయోగంగా ఉన్న లాబొరేటరీ ఎక్విప్మెంట్‌ను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నామని ఆ కళాశాల ప్రధానాచార్యులు సువర్ణలత శుక్రవారం తెలిపారు .2022 -23 సంవత్సరానికి సంబంధించి ఈసీఈ విభాగపు లాబోరేటరీ పరికరాలను విక్రయించుటకు వివిధ సంస్థలు, వ్యక్తుల నుంచి కొటేషన్లు ఆహ్వానిస్తున్నామని ఆమె తెలిపారు. ఆసక్తి గలవారు కళాశాల పని వేళల్లో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పరికరాలను పరిశీలించుకుని ఈ నెల 27లోగా తమ కొటేషన్లను వివరాలకు 9912342069, 9440153529 మొబైల్ నెంబర్లను సంప్రదించవలసిందిగా ఆమె సూచించారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి
- ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

అంబేద్కర్ ఆశయ సాధన కోసం, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని, నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్స్ పార్కులో, ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే, నేడు అన్ని



వర్గాల ప్రజలు అన్ని రంగాలలో, సముచిత న్యాయం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, జెడ్పీటీసీ బాబ్యా నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ రాజు యాదవ్, మున్సిపల్ వైస్ చెర్మెన్ నహిమొద్దీన్, నాయకులు సత్యం గౌడ్, చంద్రశేఖర్, షేక్ హుస్సేన్, వెంకటేష్, సురారం నర్సింలు, స్వామి పాల్గొన్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో...

నర్సాపూర్ పట్టణంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రజా ప్రతినిధుల, దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ 132 జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రధాన రోడ్డు గుండా భారీ ర్యాలీ చిల్డ్రన్ పార్కు వరకు నిర్వహించారు. అనంతరం చిల్డ్రన్ పార్క్‌లో ఉన్న, అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు,కడారి నాగరాజు, సర్వేస్, గణేష్, నరేష్, శాఖమూరి యాదగిరి తదితరులు ఉన్నారు. అదేవిధంగా వివిధ పార్టీలకు చెందిన, నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు.


























అంబేద్కర్ ఆశయాలను సాధించాలి

నవతెలంగాణ-రాయపోల్

ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని పలువురు వక్తలు సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాయపోల్‌తో పాటు కొత్తపల్లి, వడ్డేపల్లి, బేగంపేట, ఆరేపల్లి గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, రాయపోల్ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, ఎంపీడీవో మున్నయ్య, ఎస్సై షేక్ మహబూబ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, ఎంపీఓ లక్ష్మీనారాయణ, రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, జర్నలిస్టులు శ్రీనివాస్, కనక స్వామి, నర్సింలు, తెలంగాణ రజక పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి పరశురాములు, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు స్వామి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చంద్రయ్య, కాంగ్రెటస్ నాయకులు కిష్టారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, దళిత బహుజన సంఘాల నాయకులు బాలకృష్ణ, రజనీకాంత్, కనకయ్య, అజయ్, భాను ప్రసాద్, స్టాలిన్, ప్రశాంత్, స్వామి, ప్రకాష్, సాయిలు, రాములు, యాదగిరి, ఈదేశ్, శ్రీకాంత్, మధు, సాజిద్, షాదుల్లా, జిల్లా రాజు, ప్రభాకర్, నవీన్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

అంబేద్కర్ జయంతిని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆర్ అండ్ ఆర్ కాలనీతో పాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎల్.బంజేరుపల్లి, లింగాపూర్, వెంకట్రావు పేట,తొగుట, ఎల్లారెడ్డిపేట, పెద్ద మాసాన్‌పల్లి, గుడికందుల గ్రామాలలో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో విగ్రహాలకు పూలమాలలు వేశారు.

నవతెలంగాణ-బెజ్జంకి

అంబేద్కర్ అత్మగౌరవోద్ధారకుడని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు లక్ష్మీపూర్, బేగంపేట, వడ్లూర్, కల్లేపల్లి, గుండారం, రేగులపల్లి, గుగ్గిల్ల గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆటో యూనియన్ అద్వర్యంలో ఆరోగ్య కేంద్రంతో పాటు ప్రయివేటు ఆస్పత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఐలేని శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఎంపీటీసీ గుభిరే శారద తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మాలమహానాడు రాష్ట్ర నాయకులు,తుమ్మ శ్రీనువాస్,అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు చిప్పల యాదగిరి, మాలమహానాడు నాయకులు నీరుడి స్వామి దితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

అంబేద్కర్ అందరికీ స్ఫూర్తిప్రదాత అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీ సీల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు, మార్కె ట్ వైస్ చైర్మన్ కంది రామిరెడ్డి,పిఏసీఎస్ వైస్ చైర్మ న్ కుర్మ యాదగిరి, ఎంపీటీసీలు వెల్పుల స్వామి, కొమ్ము శరత్, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, సుతారి రమేష్, బిక్కనూరు శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంతోష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తగరం అశోక్, పులిగారి శివయ్య, ప్రశాంత్, పర్శరాములు, ఒగ్రె ఆంజనేయులు, మంగ యాదగిరి, అనిల్, మంతూరి రమేశ్,పిట్ల వెంకటయ్య, రాజశేఖర్, మహేష్, బండారు స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

అంబేద్కర్ జయంతి సందర్భంగా గజ్వేల్ ప్రేజ్ఞపూర్ మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహ చిత్రపటానికి పూలమాల వేసి మున్సిపల్ చైర్మన్ రాజమౌళి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకిర్దీన్, కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు శుక్రవారం సర్పంచ్ బద్దిపడగ లలతా కృష్ణారెడ్డి తో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల కనకయ్య చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ శనిగరం సత్యనారాయణ వార్డు సభ్యులు రాగుల బాల నరసయ్య తలారి కనకయ్య ముస్త్యాల మనోహర్ కవ్వం నారాయణరెడ్డి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి దేవరాయ చంద్రయ్య ముస్త్యాల శ్రీనివాస్ రాగుల హేమంత్ కుమార్ తలారి సాయి బాబా పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాణేబ్రేక్ లైను పరిశ్రమ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, రంగారెడ్డి, ,నర్సింలు చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్రావు, యాదగిరి రావు ,కుమార్, అఫ్జల్, వెంకటాచారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నినాదాలు చేశారు. అంతకపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, గుడాటిపల్లి సర్పంచ్ బద్దం రాజిరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. పత్తిపాక త్రిమూర్తి , కాశపోయిన రవి, బండి శ్రీనివాస్, రాజు, సలేంద్ర చిన్న రాజు, శైలేంద్ర, అజయ్, రమేష్, బాలరాజు, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎంతఊ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాలలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎం ఆర్ సి స్టాప్ సంజయ్, కేజీబీవీ టీచర్ లావణ్య, సిఆర్పిఎస్ లక్ష్మణ్, అనురాధ ఇందిర పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కొండపాక కుకునూరుపల్లి వెలికట్ట దుద్దెడ తదితర గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పల్లెలో జరిగిన వేడుకలో ఎస్సై పుష్పరాజ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వెలకట్టలో నిర్వహించిన వేడుకల్లో స్థానిక సర్పంచ్ అమ్ముల రమేష్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు చింతల సాయిబాబా పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకుని నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. అయన విగ్రహాలకు,చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. కేకులు కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాప అరుణాదేవి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటి చైర్మెన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, రైతు బంధు కోఆర్డినేటర్లు,డైరెక్టర్లు, ప్రభుత్వ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - దౌల్తాబాద్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దౌల్తాబాద్‌లో ఎంపీపీ గంగాధరి సంధ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో సర్పంచ్ ముత్యం గారి యాదగిరి, ఉప్పరపల్లిలో సర్పంచ్ చిత్తారి గౌడ్ ,ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి , గాజులపల్లి శ్రీనివాస్, సూరంపల్లిలో నరసింహులు, దొమ్మాటలో, కొమురె పూజిత రెడ్డి, కొనాయిపల్లి లో సురేందర్ రెడ్డి, మహమ్మద్ షాపూర్ ,లో కావేటి స్వప్న , ఇందుప్రియల్ లో ,కోన పూర్ లో పంచమి స్వామి, శ్యామల కుమార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీముద్దీన్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి, ఎంపిటిసిల పోరం అధ్యక్షులు బండారు దేవేందర్, ఆది వనిత, లక్ష్మి వార్డు సభ్యులు మా శెట్టి నరేష్ గుప్తా, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - సిద్దిపేట

అంబేద్కర్ జయంతి సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల పులామాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, పట్టణ కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను అందరం కొనసాగించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు సామల కిరణ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెల్లం నాయక్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు, కత్తి వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మంచిర్యాలలో జరుగుతున్న సత్య గ్రహ దీక్షలో భాగంగా వారు వెళ్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బొమ్మల యాదగిరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దరిపల్లి చంద్రం ,సూర్య వర్మ , లక్ష్మి, సతీష్ గౌడ్, అంజయ్య, స్వప్న, నరసవ్వ, స్రవంతి, వెంకట్ పాల్గొన్నారు. టీపీసీసీ సెక్రెటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాల్ రెడ్డి, నాగభూషణం, శంకర్ , కిరణ్ కుమార్, బిక్షపతి, వెంకట్ , మల్లారెడ్డి ,వినయ్ పాల్గొన్నారు. క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లింగ శ్రీనివాస్, ముక్క రమేష్, కార్యవర్గ సభ్యులు తాళ్ల శ్రీనివాస్, మద్దుల రవిందర్ రెడ్డి, రేకులపల్లి లింగారెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు దరిపల్లి శ్రీను, యూత్ అధ్యక్షులు రామ చంద్రం, వృత్తి విభాగ అధ్యక్షులు రవీందర్, భూమయ్య , శనిగరం అంజనేయులు, రాజయ్య , వర్కోల్ రాములు నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు లింగ శ్రీనివాస్ , వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, అరవపల్లి హరికిరణ్, చకిలం రవి, కొమరవెల్లి కల్పన, మర్యాల వీరేశం పాల్గొన్నారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బక్కిల్లి బాలకిషన్, కర్రోల్ల నవీన్ , నాయకులు బాలమణి, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరివాడని ఉత్సవాల కమిటీ చైర్మన్ జాలనివయాదగిరి, మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్, జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్యలు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలను మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ బజాలని యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాలని యాదగిరి గ్రామ సర్పంచ్ అశోక్ ఉపసర్పంచ్ స్వామి ఉత్సవాల కమిటీ సభ్యులతో కలిసి మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మర్కుక్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పాండు గౌడ్ ఆధ్వర్యంలో మండల ఆయా గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు కో ఆప్షన్ సభ్యులు టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

అంబేద్కర్ అందరికి ఆదర్శప్రాయుడు అని యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు అన్నారు. యువశక్తి యూత్ ఆధ్వర్యంలో దాచారంలో గజ్వేల్ డివిజన్ కొకన్వీనర్ ఏళేశ్వరం నరేష్ యువజన సంఘాల మండల అధ్యక్షులు గుంటిపల్లి కుమార్‌తో కలిసి అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బండి పర్వతాలు, తుమ్మ వెంకట్ జూపల్లి శ్రీకాంత్ ,పంజాల సంతోష్ గౌడ్ , నిమ్మ బిక్షపతి,దితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రపంచ మేధావి అంబేద్కర్ అందరివాడని కొందరు వాడు కాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, ఎంపీటీసీ మంజుల, దళిత సంఘాల నాయకులు ఎద్దు నరేందర్‌లు అన్నారు. శుక్రవారం భూంపల్లి మండలం రుద్రారం గ్రామంలో అంబేద్కర్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు ఎన్నో హక్కులు కల్పించారన్నారు. నేడు ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిన మహానేత అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు బాల నరసింహులు, కిష్టయ్య, లక్ష్మీ యాదగిరి, సిద్ది భారతి భూపతి గౌడ్‌తో పాటు వివిధ గ్రామాల దళిత సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు పార రమేష్ గోలేగు మల్లయ్య, కమ్మరి నరసింహులు, తోట నరసయ్య, మాడుగుల రవి, ఊస కుమార్, మండల పరిషత్ మండల నర్సింలు, పత్తి నర్సింలు, పరా మహేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి వల్లంపట్ల గ్రామంలో సర్పంచ్ల ఫోరం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆలేటి రజిత యాదగిరి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. అన్ని గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా హైదరాబాదులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి. వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం. మద్దూరు మెట్ట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మంద యాదగిరి, మేక సంతోష్ కుమార్‌లు బీఆర్ఎస్ కార్యకర్తలు తరలి వెళ్లారు

నవతెలంగాణ-చేర్యాల

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ వద్ద మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కుల వివక్ష, ఆర్థిక వెనకబాటుతనం, అంటరానితనం లాంటి ఎన్నో అవరోధాలను అధిగమించి సమాజంలోని పీడిత వర్గాలకు, అనగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన ధ్రువతార అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కమిషనర్ జి. రాజేందర్ కుమార్, కౌన్సిలర్లు మంగోలు చంటి,చెవిటి లింగం, ఆడెపు నరేందర్, జుబేదా ఖాతూన్, ఉడుముల ఇన్నమ్మ, సందుల సురేష్, తుమ్మలపల్లి లీల,ముస్త్యాల తార,పచ్చి మడ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల వ్యాప్తంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ సాయిలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం అందించాలనే ఉద్దేశంతో రాజ్యాంగ నిర్మాణం చేయడంతో పాటు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచులు శ్రీనివాస్, శంకర్,బాల్ నర్సింలు టీఆర్ఎస్ నాయకులు లింగం, కో ఆప్షన్ సభ్యులు హైమద్, సత్యం ప్రతాప్ పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో అంబేద్కర్ 132వ జయంతిని శుక్రవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఫోటోతో ఊరంతా శోభాయాత్ర నిర్వహిస్తూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరవలేనివన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని రచించిన గొప్ప దీరుడని, అందరికి సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. యువత అంబేద్కర్ చూపించిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరి రమేష్, మాచర్ల శ్రీనివాస్, కొమ్ముల శ్రీనివాస్, రాజేందర్, తాడూరి కుమార్, శ్రీనివాస్, విజయ్, బాబు, శ్రీజన్, మంద పరశురాం, తాడూరి సురేష్, గ్రామస్తులు యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా-అంబేద్కర్ జయంతి


నవ తెలంగాణ-ములుగు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సింగన్నగూడ నుంచి తునికి బొల్లారం ఆర్ అండ్ ఆర్ కాలనీ మీదుగా వంటిమామిడి క్షీరసాగర్ వరకు బైక్ ర్యాలీ తీశారు. అనంతరం సింగన్నగూడ గ్రామంలో సర్పంచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గజ్వేల్ ఏసిపి మడత రమేష్ ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్, ఎస్సై రంగా కృష్ణ హాజరయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఎసిపి మడత రమేష్ మాట్లాడుతూ ఒక మహనీయుని స్మరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. చీకటిని తిడుతూ కూర్చోకుండా వెలుతురు వైపు పరిగెత్తు అని సూచించిన మహనీయుడు అని కొనియాడారు. ఎస్సై రంగా కృష్ణ మాట్లాడుతూ చెప్పులు కుట్టే కాడో డప్పులు కొట్టేందుకో కాదు చట్టసభల్లో కూడా దళితుల సంతకం ఉండాలని రాజ్యం కావాలంటే యుద్ధం చేయాల్సిన పనిలేదు ఓటు హక్కుతో రాజ్యాన్ని సాధించవచ్చునని చెప్పిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ త్యాగాన్ని గుర్తు చేసుకుని ఏదో ఒక రోజు రాజ్యాధికారాన్ని పొందాని ములుగు ఎస్ఐ రంగా కృష్ణ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి గౌడ్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బొర్ర మహేష్ ఉపాధ్యక్షులు రెడ్డి చింటూ, పరమేష్ , భానుచందర్ మహేందర్, నవీన శ్రీకాంత్, వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.









వేసవిలో అగ్నిప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని, ప్రజలు పరిశ్రమల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. విపత్తు, అగ్నిమాపక నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఫైర్ ఆఫీసర్ జన్య నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టువెంట్రుకల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



మండలంలోని రాపర్తి గ్రామానికి చెందిన ఎలక్ట్రిషియన్ డిపార్ట్మెంట్ ఉద్యోగి పట్నం నాగరాజు కుమార్తె పుట్టు వెంట్రుకల కార్యక్రమం శుక్రవారం రాపర్తిలో జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వ దించారు. అనంతరం మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ గౌడ సంఘం ఉపాధ్యక్షులు, బాచేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ డి.సాయి బాబాగౌడ్ ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం శ్రావణ్ కుమార్, ఉప సర్పంచ్ అంజయ్య, పార్టీ గ్రామాధ్యక్షుడు చిత్రం లక్ష్మయ్య, సాయిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు















నవతెలంగాణ-మెదక్‌డెస్క్

కంగ్టి మండలంలోని పలు గ్రామాల్లో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబెద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. డీజే చప్పుళ్ల మధ్య బైక్ ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ప్రభుత్వకార్యాలయాల్లో, గ్రామపంచాయతిల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లుర్పించారు. ముకు ంద్ తాండాలో సర్పంచ్ సురేఖ వెంకట్ ఆధ్వర్యంలో అంబేద్కర జయంతిని నిర్వహించారు. అనంతరం వివిధ కారణాలతో ఆపరేషన్లు చేసుకున్న పదిమందికి ఒక్కొక్కరికి రెండువేల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

హత్నూర : మండలం బోర్పట్ల, ముచ్చర్ల, తహర్‌ఖాన్‌పెట్, మధుర, గుండ్ల మాచనూర్, సిరిపురం, నస్తీపూర్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సంద ర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. నవభారత నిర్మాత, భారత రాజ్యాంగ రచయిత, ప్రపంచ మేధావి డా బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌డెస్క్ : కంది మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కంది సర్కిల్ జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వివిధ దళిత సంఘాల నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఎంపీడీఓ విశ్వప్రసాద్, జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి, ఎంపీపీ సరళ పుల్లారెడ్డి, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ అంతిరెడ్డిగారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ నీలం సంజీవ, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్, బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి రాజిరెడ్డి బృందం ,శివానగర్లో సంగారెడ్డి జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు కుంచాల ప్రభాకర్,సర్పంచ్ బేల రేఖ కృష్ణ,ఎంపీటీసీ బత్తుల సంతోషి మహేష్, మాజీ సర్పంచ్ రాజు,వావిలాల గ్రామంలో సర్పంచ్ సుశాంతి, ఉప సర్పంచ్ నవనీత్ రెడ్డి,జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు రవీందర్ గౌడ్, దాని గూడెం గ్రామంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్ బృందాలు జిన్నారం మాదారం ఆయా గ్రామాల్లో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నేతలు శ్రీనివాస్ బృందం, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు నేతలు,యువజనలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ నేతలు పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు బైక్ ర్యాలీలు, ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేసి అంబేద్కర్ విగ్రహాల వద్ద చక్కగా అలంకరణలతో పండుగ వాతావరణం కల్పించారు.

కోహిర్ : కోహిర్ మండలంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏం. నర్సింలు, ఉప సర్పంచ్ శైలజ నరసింహులు, అంబేద్కర్ యువజన సంఘం ధర్మరాజు, మదిరి నర్సింలు, బి రాజు, శ్రీహరి, బన్నీ, దిలీప్ కుమార్, సుధీర్ కుమార్, సునీల్ కుమార్, సంజయ్ కుమార్, ఎంపీటీసీ అనిల్, గ్రామ సెక్రెటరీ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : గుమ్మడిదల మండల పరిధిలోని పంచాయతీల్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం సంతోషకరమన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. ఎంపీపీ సద్ది ప్రవీణా విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీ సీ కుమార్ గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లో ర్యాలీలు చేపట్టారు. మండల పరిధిలోని చాల్కీ, మెటల్‌కుంట, హద్నూర్, గంగ్వార్, ముంగి చౌరస్తాలో ఎంపీడీఓ కార్యాలయంలో, ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఎంపిడిఓ వెంకట్ రెడ్డి, అధికారులు శ్రీనివాస్ జోషి, రవీందర్, అంబేద్కర్ యువజన సంఘులు, సర్పంచులు, నాయకులు, మండల సర్పంచుల ఫోరం వైస్ ప్రెసిడెంట్ పీటర్ రాజు, వీరమని రాజ్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, మిర్జాపూర్ (బి)వినోద్, హద్నూర్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



భూ క్రమబద్ధీకరణకు గడువు పొడిగింపు

నవతెలంగాణ-సంగారెడ్డి

జి.ఓ 58, 59 కింద దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని.. అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. నిర్ణీత సమయంలోగా అర్హులు దరఖాస్తు చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దారులతో ల్యాండ్ పూలింగ్, జీ.ఓ 58, 59 దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జీఓ 58, 59 కింద అభ్యంతరం లేని ప్రభుత్వ అసైన్డ్ భూములను ఆక్రమించుకుని ఇండ్లు కట్టుకున్న పేదలు తమ ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించుకునేందుకు ఈ నెల 30 లోపు దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీ కరణకు కటాఫ్ తేదీని 2014 జూన్ 02 నుండి 2020 జూన్ 02 వరకు పొడిగించిందన్నారు. ఆక్రమిత స్థలాల క్రమబదిద్ధీకరణకు నూతనంగా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం ఈ నెల 30 వరకు అవకాశం కల్పించిందని, తమ తమ పరిధిలో అర్హులందరూ దరఖాస్తు చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. గతంలో జీ ఓ 58, 59లో తిరస్కరణకు గురైన దరఖాస్తుదారులు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హులు ఏ ఒక్కరూ తప్పిపోవద్దని, అనర్హులెవరు జాబితాలో ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. లబ్ధిదారులు 2020 జూన్ 2 వ తేదీ లోపు సంబంధిత స్థలం వారి ఆధీనంలో ఉన్నట్లు ఆధారాలు చూపాల్సి ఉంటుందన్నారు. జీవో 59 కింద పెండింగ్లో ఉన్న రుసుము చెల్లింపులపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ప్రతి మున్సిపాలిటీలో ల్యాండ్ పూలింగ్ (భూ సమీకరణ) కింద 25 ఎకరాల భూమిని గుర్తించి, ఈనెల 17 లోగా స్వాధీనం చేయాలని మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లకు ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో ల్యాండ్ పూలింగ్ కింద సేకరించిన భూమిలో లేఅవుట్ చేసి, లబ్ధిదారులకు ఎకరాకు 600 గజాల చొప్పున స్థలాన్ని ఇస్తారని కలెక్టర్ తెలిపారు. అసైన్డ్ ల్యాండ్ భూ లబ్ధిదారులైనట్లయితే, వారి సమ్మతి తో మాత్రమే భూ సమీకరణ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో లబ్ధిదారుల సమ్మతితో భూ సమీకరణ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని రెవిన్యూ డివిజనల్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్‌బి ఈఈ సురేష్, పంచాయితీరాజ్, ఈఈ జగదీశ్వర్, మున్సిపల్ కమిషనర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారులు నగేష్,రమేష్ బాబు, అంబాదాస్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

ఇది విగ్రహం కాదు.. విప్లవం

నవతెలంగాణ-జహీరాబాద్

హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన అంబేద్కర్ మహా విగ్రహ స్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశ్ అంబేద్కర్ హాజరై.. నాడు అంబేద్కర్ సిద్ధాంతికరించిన 'ప్రాబ్లెమ్ ఆఫ్ రూపీ' గ్రంథ ప్రస్తావన చేసినట్టు రైతు నాయకులు ఢిల్లీ వసంత్ తెలిపారు. ఆధునిక దోపిడీ వ్యవస్థలో కరెన్సీ సమస్యల విశదీకరించారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నట్టు ఇది విగ్రహం కాదు ఒక నూతన విప్లవం అని చెప్పిన విధంగా.. నేడు విశ్వజనీన ఆర్థిక సూత్రాల అన్వయింపు ఆధునిక అవసరాలకు జరగాలని తపిస్తూ ముఖ్యమంత్రి కోసం ఏప్రిల్ నాలుగో తారీఖున రవీంద్రభారతిలో జాతీయ మేధావుల ధన్యవాద సభ నిర్వహించిన్నట్టు తెలిపారు. ఇందులో నాడు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ రచించిన 'థియరీ ఆఫ్ రిలేటివిటీ - సాపేక్ష సిద్ధాంతంను నాడు పాశ్చాత్యులు వేలం పాడినట్టు.. అంబేద్కర్ రచించిన 'ప్రాబ్లెమ్ ఆఫ్ రూపీ' గ్రంథాన్ని వేలం పాడాల్సిన ఆవశ్యకత వచ్చిందన్నారు. నాడు విద్యావేత్త సురేష్ బెంజమిన్ ప్రారంభ బిడ్‌గా కోటి రూపాయల ప్రకటన కూడా చేశారన్నారు. సరిగ్గా నేడు ముఖ్యఅతిథిగా వచ్చిన అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ 'ప్రాబ్లెమ్ ఆఫ్ రూపీ' గంథం పై చాలా వివరణాత్మకంగా - లోతుగా మాట్లాడారన్నారు. అందుకే ఈ విశ్వ మానవుడి జ్ఞాన సంపద ఒక జ్యోతిలా ప్రారంభమైనందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అభినందనలు తెలిపారు. దీనికి కొనసాగింపుగా ముఖ్యమంత్రి మరికొన్ని నిర్ణయాలు తీసుకుంటాడని ఆశిద్దామన్నారు. అంబేద్కర్ పేరుమీద రూ.51 కోట్ల నిధితో ఒక అవార్డు ప్రకటించడం యావత్ భరతమాతకు బొట్టు పెటినట్టైందన్నారు.



రక్తదానంతో ప్రాణాలను కాపాడుకుందాం

నవతెలంగాణ-గుమ్మడిదల

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గుమ్మడిదల మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 75 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు సారెడ్డి బిక్షపతి రెడ్డి మాట్లాడుతూ.. కార్యక్రమానికి భారీ సంఖ్యలో యువకులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సూరారం మల్లారెడ్డి ప్రైవేట్ ఆసుపత్రి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఎవరికైనా రక్తం అవసరమైనప్పుడు వివేకానంద సేవాసమితి స్వచ్ఛంద సంస్థ వారిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎస్సై విజయ్ కృష్ణ, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మెరుగైన వేతన ఒప్పందం కోసం బీఎంఎస్‌ని గెలిపించండి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

మెరుగైన వేతన ఒప్పందం కోసం బీఎంఎస్‌ను గెలిపించాలని బీజేపీ బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు, బీఎంఎస్ యూనియన్ అధ్యక్షుడు కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బొల్లారం పారిశ్రామిక వాడలోని హార్టెక్స్ రబ్బరు పరిశ్రమలో యూనియన్ ఎన్నికల గేటు మీటింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్మికుల చట్టాలను పకడ్బందీగా అమలు చేయడమే కాకుండా.. రాష్ట్రంలో ఏ పరిశ్రమలో లేని విధంగా మెరుగైన వేతన ఒప్పందం అమలు చేసి తీరుతామన్నారు. కార్మికులకు ఏ ఇబ్బంది కలిగినా.. కార్మికుల పక్షాన పోరాడి వారికి న్యాయం చేస్తానన్నారు. పరిశ్రమలో చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా రూ.20 లక్షల రూపాయలు పైగా ఇప్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈనెల 15న (శనివారం) జరిగే యూనియన్ ఎన్నికల్లో పులి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, కౌన్సిలర్లు సాయికిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, రవీందర్ రెడ్డి, లక్ష్మణ్ స్వామి, రోహిత్ సింగ్, ఉదయ్, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు ఓ వరం



నవతెలంగాణ-కల్హేర్

అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న పేదలకు సీఎం సహాయనిధి ఓ వరంలా ఆదుకుంటున్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాపర్తి గ్రామానికి చెందిన నీలయ్యకు రూ.18,000, అదే గ్రామానికి చెందిన నరసింహులుకు రూ.14,000 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కులను రాపర్తి గ్రామంలోని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు వైద్య ఖర్చులు భారం కావొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ పథకం ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నారన్నారు. అర్హులైన పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.శ్రావణ్ కుమార్, ఉప సర్పంచ్ అంజయ్య, బాచెపల్లి సొసైటీ వైస్ చైర్మన్ డి సాయిబాబా గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిత్రం లక్ష్మయ్య, సాయిలు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కెమికల్ పరిశ్రమకు వ్యతిరేకంగా 8వ రోజు నిరసన

నవతెలంగాణ-హత్నూర



మండలంలోని వడ్డేపల్లి శివారులో నిర్మిస్తున్న కెమికల్ పరిశ్రమ నిర్మాణానికి వ్యతిరేకంగా ఆయా గ్రామాల ప్రజలు 8 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. ఉన్నత అధికారుల ఆదేశాలతో ఆర్డీఓ నగేష్ సురభి లాబరేటరీ కెమికల్ పరిశ్రమను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోవర్ధన్ రావు, శ్రీనివాసరావులు మాట్లాడుతూ.. సురభి లేబరేటరీ కెమికల్ పరిశ్రమ అనుమతులు రద్దు చేయాలని చుట్టుపక్కల ఉన్న గ్రామాలు వ్యవసాయ పొలాలు నష్టం వాటిల్లుతుందన్నారు. కెమికల్ పరిశ్రమ నిర్మాణంతో రైతులు జీవనాధారం కోల్పోవడం జరుగుతుందని.. ఈ విషయంపై మంత్రి హరీశ్‌రావును కలిశామన్నారు. సురభి లేబరేటరీ కెమికల్ పరిశ్రమను ఆర్డీవో నాగేష్ ఆధ్వర్యంలో అధికారుల బృందం పరిశీలించడం జరిగిందని, పరిశీలించిన అధికారులు ప్రజలను రైతులను దృష్టిలో పెట్టుకొని సరైన నివేదికలను పై ఉన్నతాధికారులకు పంపియాలని ఈ సందర్భంగా కోరారు. రెవెన్యూ అధికారులు డిప్యూటీ తాసిల్దార్ నరేందర్, ఆర్ఐ శ్రీనివాస్, ఎంపీఓ సువర్ణ, వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు, ఇరిగేషన్ శాఖ అధికారి భూపుత్ర, పొల్యూషన్ బోర్డ్ అధికారి గీత, సెక్రటరీ అలేఖ్య , సర్పంచ్ స్వరూప ఉప సర్పంచ్ సురేష్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జార్జిరెడ్డి స్ఫూర్తితో పోరాడుదాం



నవతెలంగాణ-సంగారెడ్డి

మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా జార్జిరెడ్డి స్ఫూర్తితో పోరాడుదాం అని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ పిలుపునిచ్చారు. స్థానిక పీడీఎస్‌యూ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఉస్మానియా యూనివ ర్సిటీ అరుణతార, పీడీఎస యూ వ్యవస్థాపకుడు జార్జిరెడ్డి 51వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఎం. సురేష్ మాట్లాడుతూ.. 1960-70 దశకంలో ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్న అన్యాయాలపై, మతోన్మాద గుండాలకు జార్జిరెడ్డి ఎదురొడ్డి నిలబడ్డాడన్నారు. న్యూక్లియర్ ఫిజిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించిన జారిరెడ్డి చదువుతోపాటు మార్క్సిజం చరిత్రను అధ్యయనం చేసి దానిపై తోటి విద్యార్థులతో చర్చించేవారన్నారు. 1972 ఏప్రిల్ 15న ఎన్నికలు జరగనుండగా ఏప్రిల్ 14 సాయంత్రం ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద ఎన్నికలు ప్రచారాన్ని ముగించుకొని తిరిగి ఆర్ట్స్ కాలేజ్ వైపు వస్తున్న జార్జిరెడ్డిని చూసి మతోన్మాద శక్తులు దూల్పేట గుండాలతో హతమార్చారన్నారు. ఆయన మరణించి 51 ఏండ్లు గడిచాయన్నారు. కాగా ఆయన నినాదాన్ని భావితరాలకు అందించి, ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమాలు చెప్పడుదామన్నారు. అలాగే యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని.. టీఎస్పీఎస్సీ చైర్మెన్‌ను భర్తరఫ్ చేసి బోర్డును ప్రక్షాళన చేయాలనిడిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి గంజి హర్షిత్, జిల్లా కోశాధికారి శ్రీకాంత్, డివిజన్ నాయకులు రామకృష్ణ, కిరణ్, సునీల్, వరలక్ష్మి ,సంధ్య సుధా, శృతి, శ్రీకర్, సుధాకర్, కరణ్, వంశీ కృష్ణ, నవీన్, నరేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బొడిశెట్టిపల్లిలో పులి కలవరం..

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బొడిశెట్టిపల్లిలో గురువారం రాత్రిపూట పులి సంచరించిందని గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. పులి గ్రామంలో సంచరిస్తుండగా కొందరు యువకులు, ప్రజలు చూశారని.. అనంతసాగరం వెళ్లే మార్గం వైపు పుల్లి వెళ్లినట్టు చెప్పారని సర్పంచ్ వనిత పాండు తెలిపారు. పక్కనే ఏడాకులపల్లి చెరువు ఉన్నదని.. అటువైపు వెళ్ళవచ్చు అని అనుమానం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పొలాలకు ఒక్కరిగా వెళ్లొద్దని సర్పంచ్ రైతులకు సూచించారు. గ్రామ ప్రజలు భయాందోళనకు గురికాకుండా.. బయటికి వెళ్లే ముందు గుంపులు గుంపులుగా వెళ్లాలన్నారు. ఈ విషయమై అటవీ శాఖ అధికారులకు



తెలియజేసినా ఇప్పటివరకు స్పందించలేదన్నారు.

రాళకత్వలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ

- బాస్ ఆదేశం.. ప్రజల మెహర్బానీలే టికెట్
- బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నేత, ఎన్ఎంఆర్ యువసేన అధినేత, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ రథసారథి కేసీఆర్ ఆదేశం.. ప్రజల మెహర్బానీ అన్నీ కలిస్తేనే పటాన్చెరు ఎమ్మెల్యే టికెట్' అని అన్నారు. యావత్ భారత దేశంలోని 29 రాష్ట్రాల్లో ఎక్కడ లేని విధంగా 125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహాన్ని సీఎం కేసీఆర్ ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. కాళేశ్వరం నీళ్లు నేడు తెలంగాణనను సస్యశ్యామలం చేస్తున్నా యన్నారు. రైతు బీమా, రైతుబంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. కాగా పటాన్చెరు నియోజకవర్గానికి తానేమి చేయగలను అనేది టికెట్ వచ్చాక చెబుతానని ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి వల్లనే నేడు రాజకీయపరంగా ఈ అవకాశాలు దక్కాయన్నారు. అంతకుముందు కొడకంచి నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ జిన్నారం మీదుగా రాళ్లకత్వ వరకు భారీ స్థాయిలో జై భీమ్ అనేదానాలతో కొనసాగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాల పూలమాల వేసి నీలం మధు ముదిరాజ్ ఆయన సేవలను కొనియాడారు. మధుప్రియ, మానుకోట ప్రసాద్, సందీప్ గౌడ్‌ల ప్రత్యేక కార్యక్రమాలు పలువురుని విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాయిని రమమల్లేష్, ఉప సర్పంచ్ గణేష్, ముత్తంగి మాజీ పిఎసిఎస్ చైర్మెన్ నారాయణ రెడ్డి,వెంకటేష్,మెట్టు కృష్ణ యాదవ్,అన్వర్ పటేల్, ఎకె ఖాన్, శ్రీనివాస్, మాణిక్యం, గ్యారల,అది ఎల్లయ్య,కనుకుంట వెంకటేష్ మల్లేష్,గోపాల్,శంకర్,మహేష్, గ్రామ పెద్దలు, ప్రజలు, అంబేద్కర్ సంఘం నాయకులు,ఎన్ ఎమ్ ఆర్ యువసేన నేతలు నారబోయిన శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సన్మానించిన కోఆప్షన్ సభ్యులు



నవతెలంగాణ-జహీరాబాద్

రంజాన్ పండగ పురస్కరించుకొని మొగుడంపల్లి మండల కో ఆప్షన్ సభ్యులు అర్షద్ జమా పటేల్ జహీరాబాద్ పట్టణంలోని బృందావన్ కాలనీలో జహీరాబాద్ జర్నలిస్టులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జర్నలిస్టులతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి వారికి సన్మానించడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. కాబట్టి ఆనవాయితీని తాను ఎల్లవేళలా కొనసాగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మహమ్మద్ మీర్జావిద్ అలీ, మహమ్మద్ ముజాహిద్, మహమ్మద్ కరామత్, మూపీస్, జర్నలిస్టు సంఘాల నాయకులు సయ్యద్ మహబూబ్ అలీ, శ్రీనివాస్ శాస్త్రి, శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ కరీం, బసవరాజ్, ముజాహిద్, శీనులతోపాటు కర్ణాటక మహారాష్ట్రలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహమ్మద్ యూసుఫ్ ఇఫ్తార్ విందు..

జహీరాబాద్ పట్టణం సుభాష్ గంజ్ భారత్ గ్యాస్ పక్కన గల షాపింగ్ కాంప్లెక్స్‌లో కాంగ్రెస్ నాయకులు మహ్మద్ యూసుఫ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో టీపీసీసీ నాయకులు వై.నరోత్తం, నాయకులు సయ్యద్ మసూద్ హుస్సేన్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, యసుఫ్, అంజద్, మహ్మద్ షరీఫ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా దళితుడిని నియమించాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఓ దళితుడిని బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఏర్పాటు చేసిన మహా రక్తదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై.. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శిస్తూ.. దళిత ముఖ్యమంత్రిని చేస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి.. మోసం చేశారన్నారు. వచ్చే ఎన్నికలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చేసిన అన్యాయాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని నూతన అసెంబ్లీ భవనంపై ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నిజంగా దళితులపై అంత ప్రేమ ఉంటే.. బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా దళితుడిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు చింతల యాదగిరి, కానుకుంట ఉపసర్పంచ్ పలుగు గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నర్సంపల్లి రాజిరెడ్డి, రామ్ రెడ్డి అంజయ్య, ఉదయ్ కుమార్, రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

మండలంలోని మర్పడగ గ్రామానికి చెందిన బడే నాగరాజు (25) అనే యువకుడు శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. ప్రతిరోజు లాగే గురువారం రాత్రికి భోజనం చేసి గదిలో పడుకున్న నాగరాజు శుక్రవారం తెల్లవారుజామున నిద్రలేవకపోవడంతో కుటుంబ సభ్యులు లేపడానికి ప్రయత్నం చేశారు. కానీ నిద్రలోనే గుండెపోటు రావడంతో నాగరాజు మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతల ప్రశాంత్ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



నాగరాజు మృతితో పలువురు సంతాపం వ్యక్తపరిచారు. సర్పంచ్ రజిత రాజిరెడ్డి, ఉప సర్పంచ్ యాదగిరి, వార్డు సభ్యులు మల్లేశం, బాలరాజు గౌడ్, నగేష్ ,తొంట రాజు, సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అట్టహాసంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు













నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్‌లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచయిత, అణగారిన వర్గాలలో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన స్ఫూర్తిప్రదాత, నిత్య సమరశీలి బాబాసాహెబ్ డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్, కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ ఉమర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కిష్టగౌడ్, నాయకులు రాగి అశోక్, ముత్యం గౌడ్, మోచి కిషన్, బొద్దుల కృష్ణ, సిద్దిరాం రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్క రించుకొని మెదక్ పట్టణంలోని గోల్కొండ వీధిలో గల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంట ర్ (పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ శేరి సుభా ష్ రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి మెదక్ పట్టణ కౌన్సి లర్ కాసపురం మధు, మాజీ కౌన్సిలర్ అయితారం నరసింహులు, పట్టణ బీఆర్ ఎస్వి నాయకుడు కాసపురం కిరణ్, సర్పంచ్ శ్రీను నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ రావు, యువజన నాయకులు మహేష్, నవీన్, శివ, చాన్ లోహిత సురేష్ ,భువన, సంబంధిత వార్డు నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

డీసీసీ కార్యాలయంలో ...

మెదక్ పట్టణంలో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ భారత జాతి ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బావి తరాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూ రు ఆంజనేయులు, మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యామ్ సుందర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇసాక్, జిల్లా యువజన అధ్యక్షులు మహేందర్ పాల్గొన్నారు.

మెదక్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మెదక్ ప్రెస్ క్లబ్ భవనంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కామటి కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ చారి, గౌరవ సలహా దారులు గోపాల్ గౌడ్, సురేందర్ రెడ్డి, రాజశేఖర్, నవీన్, వికాస్, కోశాధికారి సంగమేశ్వర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, జర్నలిస్టు నాయకులు రాజగౌడ్, సిద్దు, సందీప్, లక్ష్మన్, రహమత్, రామకృష్ణ, యూసుఫ్, హమీద్, లక్ష్మీనారాయణ, కార్తిక్, రఘు, గిరి, శ్రీకాంత్, పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

పురపాలక సంఘ కార్యాలయం నందు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల నిర్మూలన కోసం అంటరానితనం అణగారిన వర్గాల కోసం ఎంతగానో కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, వంజరీ జయరాజు, అవారి శేఖర్, మాజీ వైస్ చైర్మన్ అశోక్, నాయకులు ముత్యం గౌడ్, గొదల సాయి, గడ్డమిది కృష్ణ గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఓమర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీపాల్ రెడ్డి, చందు, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, బిల్ కలెక్టర్లు వాటర్ సప్లై సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పుర ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి : జప్తి శివనూర్ గ్రామంలో సర్పంచ్ షేక్ షర్పుద్దిన్, వైస్ ఎంపీపీ సుజాతల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గ్రామంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షులు రుక్మొద్దిన్, గ్రామ వార్డు మెంబర్లు, యూత్ కమిటీ సభ్యులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సబితా రవీందర్ స్థానిక సర్పంచ్ మహేశ్వరీ నరేష్ నార్సింగి ఎస్ఐ, ఉప సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు వాహేద్, మాజీ సర్పంచ్ వార్డ్ మెంబెర్స్, గ్రామ పెద్దలు అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శేరిపల్లిలో..

శేరిపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షుడు గోవర్ధన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడి, దళిత హక్కుల కోసం, సామాజిక న్యాయం సమానత్వం కోసం పోరాడిన నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.

నవతెలంగాణ-మెదక్ డెస్క్ : రేగోడ్ మండల కేంద్రమైన రేగోడ్‌తో పాటు లింగంపల్లి, ఇటిక్యాల, కొత్తన్ పల్లి, తదితర గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం ఉమ్మడి మండల నాయకులు దేవరాజ్, జెడ్పిటిసి యాదగిరి, పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబరావ్, రజక సంఘం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని మండల పరిధిలోని తునికి బొల్లారం గ్రామంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, సర్పంచ్ పావని జగదీశ్వర్ రెడ్డిలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నరేష్ గౌడ్ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానాలే దేశానికి శ్రేయస్కరమన్నారు. రాష్ట్ర సెక్రటేరియట్‌కు అంబేద్కర్ పేరు చరిత్రకు సజీవ సాక్ష్యమన్నారు. దళిత సంక్షేమంతో దేశాభివృద్ధి అని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని ఆయన చెప్పారు. డా.బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు.

నవతెలంగాణ-కొమురవెల్లి : బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి కోరారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం సత్తిరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో కుల వ్యవస్థను కూకటి వేళ్ళతో నిర్మూలించాలని కుల వ్యవస్థ మారకుంటే దళితుల బతుకులు మారవన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద రాంసార్ సర్పంచ్ తాడూరి రవీందర్, తేలు ఇస్తారి తాడూరు మల్లేశం నీల బిక్షపతి సార్ల నవీన్ కుమార్ ఆరుట్ల రవీందర్ సార్ల యాదయ్య తాడూరి మహేందర్ పుల్లంపల్లి సాయిలు తాడూరి ఆనందం తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-చేర్యాల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ రాష్ట్ర నాయకులు ఒగ్గు రాజు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ వేరువేరుగా పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కుర్రారం బాల నర్సయ్య, ఎండీ. ఎక్బాల్, పాము శివ లింగం,శ్రీరాములు, గణేష్, మాల మహానాడు జిల్లా ప్రచార కార్యదర్శి మేడిపల్లి నరసింహ, జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య, డివిజన్ అధ్యక్షులు చింతల విజయ్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరాం వెంకటేష్ , పట్టణ మహిళా అధ్యక్షురాలు గుస్క వాసంతి , పట్టణ యూత్ అధ్యక్షులు చంద్ర శ్రీకాంత్ , గుస్క రామదాసు ,బుట్టి ఆగమల్లు , పుట్ట యాదయ్య, మాల ఉద్యోగస్తులు గుస్క శశిధర్, కొడిపల్లి ప్రశాంత్ కుమార్,కాటం శ్రీనివాస్, పుట్ట మల్లికార్జున్ పాల్గొన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్ : జగదేవపూర్ మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. జగదేవపూర్ మండల కేంద్రంలో జై బీమ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో సపాయి కార్మికులకు సన్మానం నిర్వహించారు. బిజీ వెంకటాపూర్ గ్రామంలో నరేష్ విద్యార్థులకు కుర్చీలు అందించారు. మండల నాయకులు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరు దొడ్డి : అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చే విధంగా పనిచేయాలని సర్పంచ్లు బాల నరసింహులు, దళిత సంఘాల నాయకుడు కిరణ్, రాజు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంతో పాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై పనిచేసిన మహా నాయకుడన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి పేద ప్రజలకు ప్రత్యేక హక్కులను కల్పించిన మహా మేధావి బాబాసాహెబ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు భాస్కర్, బాల్ నర్సింలు, నవీన్, చందు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.132వ జయంతి సందర్భంగా శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేశారు. అంబేద్కర్ ను స్మరిస్తూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం 125 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం గురువారం రాత్రి కురిసిన అకాల రాళ్ల వర్షానికి నేలరాలిన వరి పంటలను ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎంపీ చెప్పారు. జెడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండవెల్లి ఎల్లారెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఆస ముత్యం, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, ఏఎంసీ డైరెక్టర్ వెంకట్ స్వామి గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి, చింతల కృష్ణ, లొంక లచ్చయ్య, పులిగారి ఎల్లం, ఎంగారి రాజిరెడ్డి, పలువురున్నారు.

ముదిరాజ్ సేవా సమితి ఆర్థిక సాయం



నవతెలంగాణ-చిలిపిచెడ్ : మండల కేంద్రమైన చిలిపిచెడు గ్రామంలో కొర్పోలు భూమయ్య అకస్మాత్తుగా బుధవారం నాడు మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న ముదిరాజ్ సేవా సమితి వారి కుటుంబానికి రూ.5000ల నగదును ముదిరాజ్ సేవాసమితి అధ్యక్షుడు కరోల్లా హనుమంతు, ఉపాధ్యక్షుడు గొట్టం దశరథ్ ముదిరాజ్‌లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఎల్లప్పుడు ముదిరాజ్ సేవా సమితి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గంగాధర్ , కొన్యాల వేణు, యువకులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రారంభమైన ఉత్సవాలు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్దశంకరంపేటలోని శ్రీ గోదా సహిత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం స్వామివారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.శనివారం వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ అంతర్గాం పీఠాధిపతి కరన్ భారతి మహారాజులు హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. ఆలయ పూజారులు మహేష్ శర్మ పంతులు గుడి రామన్న పంతులు చేనేత సహకార సంస్థ మాజీ చైర్మన్ మహంకాళి కృష్ణమూర్తి సిద్ధూ అనిల్ అంజా గౌడ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

టీటీఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా లింగారెడ్డి

నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ టీచర్స్ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా కాసర్ల లింగారెడ్డిని నియమించినట్టు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవీఎస్ ఆర్ కృష్ణారావు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పిట్ల రాజయ్య, నవీన్, ఆర్గనైజర్‌గా వేణుగోపాల్, రాఘవేందర్, పవిత్ర, వేణుగోపాల్, సెక్రటరీగా రాములు, భాస్కర్, కవిత, జాయింట్ సెక్రటరీగా వెంకటకృష్ణ, శివకృష్ణ, నరేష్, శివ ప్రసాద్, బాబు, పదిమందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించినట్టు తెలిపారు. వీరందరూ జిల్లాలో ఉన్న టీచర్స్, లెక్చరర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు.

భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-బెజ్జంకి

ఈ నెల 23న సంగారెడ్డిలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్న భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేయాలని స్వేరోస్ జిల్లాధ్యక్షుడు బొర్ర సురేష్ కుమార్ శుక్రవారం తెలిపారు.స్వేరోస్ అనుబంధ కమిటీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై పవిత్ర భీమ్ దీక్షను జయప్రదం చేయాలని సురేష్ కుమార్ కోరారు.

వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు కౌన్సిలర్ బొగ్గుల చందు తెలిపారు. శుక్రవారం వార్డులో సీసీ రోడ్లు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి కృషితో దళితవాడ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. పనులు వేగవంతం చేస్తున్నామన్నారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి చేయూత



నవతెలంగాణ మద్దూరు

మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామ ఫొటోగ్రాఫర్స్ శ్రీకాంత్, శ్రీధర్ ల అమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబానికి మద్దూరు దూళిమిట్ట ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్వింటాల్ బియ్యం అందజేశారు. మద్దూరు దూళిమిట్ట ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు దొంతుల శ్రీకాంత్, కిషన్ ఫొటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

భద్రాచల దేవస్థానంలో రామకోటి రామరాజుకు ఘనంగా సన్మానం



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి రామరాజు 25సంవత్సరాల నుండి చేస్తున్న రామ సేవను గుర్తించి భద్రాచల దేవస్థానం ప్రత్యేకంగా ఆహ్వానించి వేద పండితులు, అధికారులతో కలిసి రామకోటి రామరాజును సీతారాముల శాలువాతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. భద్రాచల దేవస్థాన ఏఈవో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ... రామకోటి రామరాజు అపర రామదాసుగా గుర్తించామని వీరి సేవా అమోగం. అందుకే వీరికి 100కిలోల ముత్యాల తలంబ్రాలను అందిస్తున్నామన్నారు. ఏఈవో రామకృష్ణ, దేవాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన అర్చకులు రామం శాస్త్రి, కత్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



నవ తెలంగాణ కొండపాక

సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోలా సద్గుణ రవీందర్ అన్నారు. శుక్రవారం బొబ్బాయిపల్లి గ్రామానికి చెందిన దండుగుల సుగుణకు రూ.17,500, యాట స్వామికి రూ.40 వేల చెక్కులు అందజేశారు. సర్పంచ్ కోల శ్రీనివాస్, కార్యదర్శి రమ్య పాల్గొన్నారు.

బీజేపీ, బీజేవైఎం నాయకులు నోటిని అదుపులో పెట్టుకోవాలి



నవతెలంగాణ మద్దూరు

బీజేపీ, బీజేవైఎం నాయకులు నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మద్దూరు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి అన్నారు. మద్దూరు మండలంలోని సర్పంచ్‌లు ప్రజల నుంచి డబ్బులు తీసుకుంటున్నారని బీజేవైఎం నాయకుడు సోగాల మనోజ్ కుమార్ చేసిన ఆరోపణలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. గ్రామ అభివృద్ధి కోసం సర్పంచులు తమ సొంత నిధులు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. దమ్ము ధైర్యం ఉంటే బీజేపీ, బీజేవైఎం నాయకులు కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తీసుకురావాలని సూచించారు.

30 నిమిషాల పరుగుతో ఆరోగ్య సమస్యలు దూరం

మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకన్న

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ప్రతిరోజు 30 నిమిషాలు పరిగెత్తితే అన్ని ఆరోగ్య సమస్యలు దేహం నుండి పరిగెత్తుతాయని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల వెంకన్న ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించారు. అనంతరం 5కే రన్ లో రాణించిన వారికి బహుమతుల తో పాటు మెమెంటోను, మెడల్స్ అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజని తిరుపతిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఐలేని అనిత, కౌన్సిలర్లు బోజు రమాదేవి రవీందర్, భాగ్యరెడ్డి, పద్మ, రమాదేవి, డాక్టర్



ధర్మ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, ఆయుబ్ ,కవ్వ వేణుగోపాల్ రెడ్డి, పి ఈ టి వెంకట నరసయ్య, చింతకింది శ్రీనివాస్,తిరుపతి నాయక్, చిరంజీవి, నరేష్, శౌరి, సోములు, శ్రీనివాస్ మహిళలు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

దళితవాడలో సహపంక్తి భోజనం

నవ తెలంగాణ - గజ్వేల్

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లోని దళిత వాడలోని కుటుంబంలోసీ ఐ టీ యూ నాయకుల సహపంక్తి భోజనం చేశారు. ఏటిగడ్డ కిష్టాపూర్ లోని దళితవాడలోని లింగని మమత రాజు, లావణ్య రామచంద్రం, సౌందర్య కనకరాజు ల ఉమ్మడి కుటుంబం లోని సభ్యుల ఇంటిలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని వారు ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనాల ఏర్పాటులో రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ వర్కర్స్ యూనియన్ సీ ఐ టీ యూ నాయకత్వం భోజనం చేసినారు ఈ సందర్భంగాసీ ఐ టీ యూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ సూచించిన కుల మతాలకతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి అవసరమనే విషయాన్ని మరిచి అంటరానితనం, కులమత బేధాలు ఇప్పటికీ సమాజంలో వీడకపోవడం బాధాకరమన్నారు. అన్ని వర్గాలు ప్రజలు కుల మతాలకతీతంగా కలిసిమెలిసి



ఉండాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన మార్గంలో సమాజంలోని అన్ని వర్గాలు కలిసి నడవాలనేదే సీ ఐ టీ యూ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, ఆర్మిఎల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, యూనియన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రంగారెడ్డి, వెంకట్రావు కృష్ణ సుదర్శన్, గిరిధర్ రావు, కొట్టాల యాదగిరి, రాజు పాల్గొన్నారు.

కొత్త సీసీ రోడ్డుకు బీటలు

- నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్
- నెల గడవక ముందే నాశనం
- పట్టించుకోని పంచాయతీరాజ్ అధికారులు
- మల్లంపల్లి గ్రామస్తుడు టేకుల సంపత్





నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం పోసిన సిసి రోడ్ బీటలు వారిందని గ్రామస్తుడు టేకుల సంపత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ కింద 10 లక్షల వ్యయం గల సిసి రోడ్ నిర్మాణ పనులను కనీసం నాణ్యత లేకుండా చేశారని అన్నారు. ఇసుకకు బదులు మట్టిని కలిపి పనులు చేపట్టారని, అందుకే నెల రోజులు గడపక ముందే సిసి రోడ్ మొత్తం బీటలు పట్టిందని అన్నారు. ఇదే విషయంపై పంచాయతీరాజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తెలియజేశారు. మరి దీనిపై ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆరోపించారు. లేనిపక్షంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తానని సంపత్ హెచ్చరించారు.

సీఎం కేసీఆర్ దళిత బాంధవుడు



నవతెలంగాణ-దుబ్బాక

దళితబంధు ద్వారా దళితుల సంక్షేమం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని, సీఎం కేసీఆర్ దళిత బాంధవుడని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పిటిసి రవీందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున ప్రపంచ మేధావి,రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ప్రతిష్ట చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.132వ జయంతి పురస్కరించుకుని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి దుబ్బాక మున్సిపాలిటీ,మండలం నుండి భారీ సంఖ్యలో తరలివెళ్తున్నామన్నారు.మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,ఎంపీడీవో భాస్కర శర్మ,ఎంపీఓ నరేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఆస్క రవి,పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,ఏఎంసీ చైర్మన్ చింతల జ్యోతి కృష్ణ,కౌన్సిలర్లు ఆస యాదగిరి,బత్తుల స్వామి,కోఆప్షన్ మెంబర్ ఆస స్వామి,ఏఎంసీ డైరెక్టర్ కోల వెంకటస్వామి గౌడ్,బిఆర్ఎస్ నాయకులు సంగెపు స్వామి,రాధ మనోహర్ రెడ్డి,చింతల ప్రభాకర్,రవీందర్ గౌడ్,పలువురున్నారు.

అంబేద్కర్ యూత్ కార్యవర్గం

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని ఘణపూర్ గ్రామంలో అంబేద్కర్ యూత్ కమిటీ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. యూత్ కమిటీ అధ్యక్షుడిగా కొంకటి బాబు,కార్యవర్గ సభ్యులుగా కొడముంజ నర్సింలు, కొంకటి మల్లయ్య, నంగునూరి గణేష్, బావండ్ల విజేందర్, గణపురం మల్లయ్య, కొంకటి మైసయ్య, కనకయ్య, రాములు, భిక్షపతి, ఘణపురం శ్రీను,యూత్ సభ్యులుగా బొజ్జ శేకర్, కొంకటి సుధాకర్, మహేందర్, కరుణాకర్, బాబు, పవన్ కల్యాణ్, బాబు (నాని), నంగునూరు అరవింద్, అజయ్,కొడముంజ శ్రావణ్, బాలరాజ్,గణేష్, మింటు,గణేష్, ఘనపురం వంశీ తదితరులు ఎన్నికయ్యారు.అనంతరం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల రజిత తిరుపతి, ఉపసర్పంచ్ గణపురం లక్ష్మి ఎల్లం,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవ తెలంగాణ - గజ్వేల్

గజ్వేల్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం పూజలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమం చేపట్టారు. బి.ఆర్.ఎస్ యువ నాయకుడు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్ధిపేట జిల్లా యువజన అధ్యక్షులు నేతి చిన సంతోష్ గుప్తా, దేవాలయం అధ్యక్షులు బుక్క రమేష్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ లింగమూర్తికి ఘనంగా సన్మానం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని హుస్నాబాద్ మున్సిపల్ వర్కర్స్ హుస్నాబాద్ మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి ని శుక్రవారం పూలమాల వేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ వర్కర్స్ మాట్లాడుతు మాజీ సర్పంచ్ గా కేడం లింగమూర్తి ఉన్న రోజుల్లో గ్రామపంచాయతీలో చిన్నపాటి ఉద్యోగం కల్పించి మా కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్మా గింజలతో అంబేద్కర్ చిత్రం



నవ తెలంగాణ -గజ్వేల్

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామ కోటి భక్త సమాజం అధ్యక్షుడు, కళారత్న రాష్ట్ర అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు చిత్రించారు.రాజ్మా గింజలను ఉపయోగించి అంబేద్కర్ చిత్రాన్ని చిత్రించి శుక్రవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు.

డాక్టర్ హేమరాజ్ సింగ్‌కు పరామర్శ



నవ తెలంగాణ-దుబ్బాక

ఇటీవలే హృద్రోగ సంబంధిత చికిత్స పొందిన దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. హేమరాజ్ సింగ్ ను శుక్రవారం పలువురు ప్రజా ప్రతినిధులు కలిసి పరామర్శించారు. అరుదైన ఆపరేషన్ లు చేస్తూ దుబ్బాక ఏరియా ఆసుపత్రి ఖ్యాతిని పెంచిన డా. హేమరాజ్ సింగ్ తిరిగి విధుల్లో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పీటీసీ కడ్డాల రవీందర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాశ్,ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ,మల్లన్న గుట్ట డైరెక్టర్ కోమటిరెడ్డి రాధా మనోహర్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ కోల వెంకట్ స్వామిగౌడ్,పలువురున్నారు.

ఒంటరి మహిళలకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు



ఈడి శ్రీరామ్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఒంటరి మహిళలకు స్వయం ఉపాధి కోసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్కరి చొప్పున 50 వేల రూపాయలు ఈడి శ్రీరాంరెడ్డి అందజేయడం జరిగింది. సర్పంచ్ సదాశివరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ఒంటరి మహిళలకు స్వయం శక్తితో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మంత్రి హరీశ్‌రావు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలను అందజేయడం చాలా సంతోషకరమన్నారు. గ్రామం తరపున హరీశ్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రరావు మహిళలు పాల్గొన్నారు .

ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



నవ తెలంగాణ-దుబ్బాక

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 7, 8, 9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బత్తుల స్వామి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

వాలీబాల్ పోటీల్లో సత్తా చాటిన ధర్మాజీపేట స్పోర్ట్స్ క్లబ్



నవతెలంగాణ-దుబ్బాక

డా.బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డులో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో ధర్మాజీపేట స్పోర్ట్స్ క్లబ్ ప్రథమ బహుమతి గెలుచుకోవడం హర్షనీయమని 8వ వార్డ్ కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ గౌడ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందజేయడం జరిగిందన్నారు. నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్, పలువురు ఉన్నారు.

విగ్రహా ఆవిష్కరణకు హుస్నాబాద్ నాయకులు



నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హైదరాబాదులో 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహెూత్సవానికి తరలి వెళ్తున్న నాయకులు, అధికారులకు ఎమ్మెల్యే సతీష్ కుమార్ జై భీమ్ నినాదాలు చేసి వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని, ఎంపీపీలు మానస, లక్ష్మి, జెడ్పీటీసీ భూక్యమంగా, కౌన్సిలర్లు, దళిత సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుంతలో పడి వ్యక్తికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ - దౌల్తాబాద్

గుంతలో పడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని దొమ్మాట గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల పరిధిలోని తిమ్మకపల్లి గ్రామానికి చెందిన కర్ణంపల్లి బాల్ రెడ్డి శుక్రవారం దుబ్బాక పట్టణానికి వెళ్లి తిరిగి వస్తుండగా దొమ్మాట గ్రామ సమీపంలో ప్రమాదం సంభవించింది. దీంతో బాల్ రెడ్డి తలకు తీవ్రమైన గాయాలు కావడంతో108 వాహనానికి సమాచారాన్ని అందించారు. వెంటనే దౌల్తాబాద్ వాహనం ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పైలెట్ జనార్దన్ గౌడ్, అశోక్ ఉన్నారు.

సీఎం మాట ఇచ్చారు..రైతులకు అండగా ఉంటాం

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ దుబ్బాక రూరల్





చేతికందిన సమయంలో పంటలు దెబ్బతినడం బాధాకరమని, రైతులకు సీఎం అండగా ఉంటానని మాట ఇచ్చారని మెదక్ ఎంపీ ,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. దుబ్బాక మండల పరిధిలో గురువారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షం కారణంగా చెల్లపూర్, మల్లాయపల్లె, రాజక్కపేట, బల్వంతపూర్, పద్మశాలిగడ్డ,ఎల్లాపూర్ గ్రామాల్లో చేతికందిన వరి పంట,మామిడి పంటలు దగ్ధమైంది.మామిడి,వరి పంటలు నష్టం వాటిల్లడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దింతో విషయం తెలుసుకున్న మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం దెబ్బతిన్న పంట వివరాలు నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. తదనంతరం ఎంపీ దెబ్బతిన్న పంటపొలాలను రైతులు వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.అక్కడున్న రైతులు వారి ఆవేదనను ఎంపీకి వ్యక్త పరిచగా..వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లపూర్, మల్లాయపల్లె వార్డులు,మండల పరిధిలోని రాజక్కపేట, బల్వంతపూర్, పద్మశాలిగడ్డ, ఎల్లాపూర్ గ్రామాల్లో చేతికందిన పంట నెలకు రాలడం బాధాకరమని అన్నారు. 5గ్రామాల్లో సుమారు 2,290 ఎకరాల్లో పాక్షికంగా నష్టపోయినట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. ఈ విషయాన్ని తాము జిల్లా కలెక్టర్, మంత్రి హరీష్ రావు,సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. సీఎంఓ ఆదేశాల మేరకు మరో 15 రోజుల్లో రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందిస్తామని, తాము రైతులకు అండగా ఉంటామని ఎంపీ పేర్కొన్నారు. పూర్తిగా వ్యవసాయ ఆధారితాన్ని నమ్ముకుని ఈయేడు సాగు చేసుకుని రైతులకు ఇలా జరగడం దురదృష్టకరం అన్నారు. ఒక ఎకరానికి రైతులు 50 వేల పెట్టుబడి పెట్టినమల్లన్న సాగర్ నీటితో వ్యవసాయం చేస్తే నేడు వడగండ్ల రూపంలో రైతులకు నిరాశే మిగిల్చిందని అన్నారు.అంతక ముందు రాజ్యాంగ నిర్మాత డా..బీ.ఆర్. అంబేద్కర్ 132 వ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు ,మండల వ్యవసాయాధికారి ప్రవీణ్, జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, రైతు సమనవ్యయా కమిటీ చైర్మన్, ఏఎంసీ డైరెక్టర్ చింత జ్యోతి కృష్ణ, డైరెక్టర్లు సంజీవ్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు ,ఎంఈవో లు,బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సోన్ ప్రయగా వద్ద దక్షిణాది రుచులు



నవ తెలంగాణ-సిద్దిపేట

కేదార్ నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో కేదార్ నాథ్‌కు వచ్చే భక్తుల కోసం సోన్ ప్రయాగ వద్ద దక్షణాది రుచలతో భోజనం అందిస్తున్న ఏకైక లంగర్ అని కేదార్ నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు చీకోటి మధుసూధన్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేదారినాథ్ వచ్చే భక్తుల కోసం ఉదయం నుంచి రాత్రి వరకు టీ, టిఫిన్స్, భోజనం, స్నాక్స్ అందిస్తున్న ఏకైక లంగర్ అని అన్నారు. ఈ నెల 23 నుంచి యాత్ర ప్రారంభమవుతుందని, దానికోసం ఆహార పదార్థాలతో వెళ్లే లారీని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు ఆదివారం జెండా ఊపి ప్రారంభిస్తారన్నారు. శరభేశ్వర ఆలయం వద్ద ఉదయం శివకళ్యాణం, అన్నదాన కార్యక్రమం నిర్వహించి, అనంతరం లారీ వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ రగోతంరెడ్డి, ఫారుఖు హుస్సేన్, జెడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ , మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గిపిషెట్టి శరబయ్య, పిఆర్ఓ శ్రీ సంతోషిమాత దేవాలయము చైర్మెన్ మాంకాల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు కాచం కాశినాత్, జిల్లా శ్రీనివాస్, గంజి రాములు, సహాయ కార్యదర్శి గుబ్బ లింగమూర్తి, సభ్యులు రాచకొండ అశోక్, చీకోటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటల పరిశీలన



నవ తెలంగాణ-దుబ్బాక

గురువారం రాత్రి కురిసిన అకాల వర్షాలతో దుబ్బాక మున్సిపల్ పరిధితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వరిధాన్యం నేలరాలింది. భారీ గాలులు వీస్తూ రాళ్ల కురవడంతో మామిడి కాయలు రాలాయి. దుబ్బాక మున్సిపల్, మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 2,290 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఎం.ప్రవీణ్ కుమార్ తెలిపారు. పురపాలిక పరిధిలోని చెల్లాపూర్, మల్లాయపల్లి వార్డుల్లో, మండల పరిధిలోని రాజక్కపేట, బల్వంతాపూర్, నర్లెం గడ్డ గ్రామాలను మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి, ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్‌లు శుక్రవారం పరిశీలించారు. జరిగిన నష్టాన్ని వ్యవసాయ అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందిస్తారని, తద్వారా రైతులకు పంట నష్ట పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. ఏవో ప్రవీణ్ కుమార్, ఏఈఓ రేణుక, కౌన్సిలర్లు నిమ్మ రజిత గిరి, గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి, సర్పంచ్లు సౌడు బాల్ లక్ష్మి కిష్టయ్య, పెరుగు పద్మ పర్వతాలు యాదవ్, ఏఎంసి డైరెక్టర్ వెంకటస్వామి గౌడ్, మల్లన్నగుట్ట డైరెక్టర్ రాధామనోహర్ రెడ్డి, పలువురున్నారు.

గుడుంబాను తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-చేర్యాల

అక్రమంగా గుడాంబాను తరలిస్తున్న వ్యక్తిని చేర్యాల ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చేర్యాల ఎక్సైజ్ సీఐ మహేంద్ర కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా మద్దూరు మండలం హనుమ తండాకు చెందిన ఇస్లావత్ రవి 4.5 లీటర్ల నాటు సారాయిని తన ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. నాటు సారాతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎక్కడైనా గుడుంబా, గంజాయి నిల్వ చేయడం, తరలించడం వంటి చట్ట వ్యతిరేక చర్యలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్ఐలు వినోద్ కుమార్, సురేష్, సిబ్బంది ఫరీద్, రవి పాల్గొన్నారు.

ముదిరాజులను బీసీఏలోకి మార్చాలి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ముదిరాజ్ కులస్తులను బీసీ-డి నుంచి బీసీ ఏలోకి మార్చి కుల అభివృద్ధికి ప్రభుత్వం తనవంతుగా కృషి చేయాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పిట్ల రాజయ్య కోరారు. శుక్రవారం సిద్దిపేటలో ఉగాది తెలుగు నూతన సంవత్సర డైరీ. క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ఉద్యోగ ఉపాధి సాధికారిక కోసం ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ కులస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం తోడ్పాటు అందించాలన్నారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాయిని కృష్ణ , రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిచర్ల సతీశ్, చిలుముల రామ్ మోహన్, రాజు సభ్యులు వెంకటేష్, చెప్యాల కనకరాజు, బాల్లింగు భూపతి, వేణు, ప్రసాద్, బోనాల శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ ఆసుపత్రి వద్ద లోహిత్ సాయి ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ అమిరిశెట్టి భాస్కర్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రి వారు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వడ్లకొండ సాయికుమార్, మల్లికార్జున్, నాగార్జున్ రెడ్డి, లోహిత్ సాయి డాక్టర్ అమీరిశెట్టి భాస్కర్, మేనేజర్ తిరుపతిరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.